


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 21-09-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 46 సంచిక : 10 పేజీలు : 09 వెల : 1 రూపాయి

## దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా కూడా లేదు

- ప్రపంచంలో విద్యావ్యవస్థ వేగంగా మారుతోంది
- విద్యారంగంలో అనేక సంస్కరణలు
- వైద్య రంగంలో నాడు-నేడుతో భారీ మార్పులకు శ్రీకారం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి, (విజయభాను న్యూస్) : విద్యారంగంలో నాడు-నేడుపై మంగళవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో విద్యావవస్థ వేగంగా మారుతోందన్నారు. గతంలో కార్పొరేట్ స్కూళ్లకు మేలు కలిగించేలా విధానాలు ఉండేవని, డ్రాప్ ఔట్ రేట్ పెరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అయితే తాము అధికారంలో వచ్చాక విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు వెల్లడించారు. 'కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నాం. చంద్రబాబు సొంతూరు నారావారిపల్లెలోనూ స్కూళ్లను పట్టించుకోలేదు. కుప్పంలో స్కూళ్లు దీనావస్థలో ఉండేవి. చంద్రబాబు హయాంలో ప్రభుత్వ స్కూళ్లను గాలికొదిలేశారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం. మనబడి నాడు-నేడు ద్వారా 57వేల స్కూళ్లు, హాస్టళ్లు అభివృద్ధికి రూ.16వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఉన్నత విద్యను హక్కుగా మార్చాం. మొదటి దశలో 15717 స్కూళ్లలో నాడు-నేడు పూర్తయింది. రెండో దశలో భాగంగా 22వేల స్కూళ్లలో అభివృద్ధి చేస్తున్నాం. నిర్మాణంపైనే కాదు నిర్వహణపైనా దృష్టి పెట్టాం. టాయిలెట్లు, స్కూళ్ల నిర్వహణ కోసం ప్రత్యేక ఫండ్‌ను ఏర్పాటు చేశాం. విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా పిల్లలకు అండగా నిలుస్తున్నాం. గతంలో అన్ని రాష్ట్రాల కంటే ఏపీ అట్టడుగున ఉన్న పరిస్థితి. మన ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ బడులకు పునర్ వైభవం కల్పించాం. అమ్మ

తరువాయి 2లో..

## భక్తుల అరచేతిలో 'తిరుమల మార్గదర్శిని'

కొత్త విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న తితిదే



తిరుమల, (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు గుడ్‌న్యూస్. పలు ప్రాంతాల నుంచి తిరుమల వచ్చే భక్తులకు స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. ఇకపై ఎవరినీ అడగకుండానే కొండపై ఒకచోట నుంచి మరో చోటకు సులువుగా చేరుకోవచ్చు. ఇందుకు సంబంధించి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తితిదే కొత్త ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. తిరుమలలోని వివిధ కార్యాలయాలను తెలిపే క్యూఆర్ కోడ్‌ను రూపొందించింది. ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేస్తే చాలు.. తితిదే అతిథిగృహాలు, వసతి సముదాయాలు, వైకుంఠం క్యూకాంప్లెక్స్, తితిదే లడ్డూ కౌంటర్లు, ఆస్పత్రి, పోలీస్ స్టేషన్, విజిలెన్స్ కార్యాలయాలు.. ఇలా కొండపై ఉన్న విభాగాల వివరాలు ప్రత్యక్షం కానున్నాయి. అలాగే, భక్తులు తాము వెళ్లాల్సిన చోటుపై క్లిక్ చేస్తే మ్యాప్ కూడా డిస్‌ప్లే అవుతుంది. తిరుమలలోని తన కార్యాలయంలో ఈ సాంకేతిక విధానాన్ని ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలలో తితిదేకి సంబంధించిన అతిథి గృహాలు, వసతి సముదాయాలు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూ ప్రసాదం కౌంటర్లు, ఆసుపత్రి, పోలీస్ స్టేషన్లు, విజిలెన్స్ కార్యాలయాలు ఇలా భక్తులకు అవసరమైన దాదాపు 40 విభాగాల సమాచారాన్ని

తరువాయి 2లో..

## అక్కౌంట్స్, ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పి. రాజా బాబు జివిఎంసి అకౌంట్స్, టౌన్ ప్లానింగ్ విభాగాదిపతులతో, ఉద్యోగులతో విడతల వారీగా మంగళవారం జివిఎంసి సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ముందుగా అకౌంట్స్ విభాగపు అధికారులతో సమావేశమై జివిఎంసి కి రాబడి, ఖర్చుల వివరాలు, జివిఎంసికి ఏ ఏ రూపంలో గ్రాంట్స్ వస్తాయి, మనం కట్టవలసిన బ్యాంకు ఋణాల వివరాలను అధికారులను అడిగి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులయొక్క కాంట్రాక్టు బిల్లు ఏ రూపంలో చెల్లిస్తున్నాం,

తరువాయి 2లో..

## కేసులకు భయపడం.. జగన్ నేరచరిత్రపై పోరాడతాం

తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు



చిత్తూరు, (విజయభాను న్యూస్) : కేసులకు భయపడే ప్రసక్తే లేదని.. ప్రభుత్వం పెడుతోన్న తప్పుడు కేసులు తమనేమీ చేయలేవని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సీఎం జగన్ నేర చరత్రపై పోరాటం చేస్తామన్నారు. చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న పోలీసు అధికారుల్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా జైలులో ఉన్న తెదేపా నేతల్ని పరామర్శించిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. "నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ జైలుకు వెళ్లి పరామర్శించలేదు. ఈ రోజు జైలులో ఉన్న ఎనిమిది మంది కార్యకర్తల్ని పరామర్శించా. కుప్పంలో

తరువాయి 2లో..

## ఆ డబ్బు ఏం చేశారో పాలకులు చెప్పాలి



అమరావతి, (విజయభాను న్యూస్) : పోలీసు వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ అవసరాలకే వాడుకుంటోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. పోలీసులు ఎదుర్కొం టోన్న సమస్యలపై ఏమాత్రం దృష్టి సారించడంలేదని ఆక్షేపించారు. "పోలీసులకు భత్యాలు, రుణాలు ఎందుకు ఇవ్వడం లేదు? పోలీసుల భద్రతా నిధి పేరుతో తీసుకుంటున్న

తరువాయి 2లో..




## తలసేమియా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్యం

-జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తలసేమియా వ్యాధితో బాదపడుతున్న పిల్లలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు తలసేమియా సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆవరణలో సుమారు రూ.20లక్షల వ్యయంలో కొత్తగా నిర్మించిన తలసేమియా సెంటర్ ను లారస్ ల్యాబ్స్ సిఈఓ డా. సిహెచ్ సత్యనారాయణ తో కలిసి ప్రారంభించార. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ తలసేమియా ఒక అరుదైన వ్యాధి అని దీనికి జీవిత కాలం వైద్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సెంటర్ ప్రారంభించడానికి సహకరించిన లారెన్స్ లాబ్స్ సిబ్బందిని అభినందించారు.

రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని పేరొన్నారు. లారెన్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా ప్రజలకు వైద్యం ఇంకా చేరువ కానుందన్నారు. ఈ సెంటర్లో 6000 నుంచి 10000 మంది రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా బ్లడ్ ట్రాన్స్మిషన్ చేసే సామర్థ్యం కలదన్నారు. రానున్న కాలంలో ఇటువంటి కార్యక్రమాలు ఇంకా చేపడతామని అన్నారు. అనంతరం జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

తరువాయి 2లో..

# ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ అవకాశాలు

## గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : విద్యార్థులు సిలబస్‌లోని అంశాలతో పాటు పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలను సాధించినప్పుడే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పేర్కొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ మార్గదర్శకంలో విద్యార్థులు అభివృద్ధి చేసిన ఆశ్రయ, సార్థక, ప్రెపిన్‌స్టప్రైమ్ ఆన్‌లైన్ సేవలను మంగళవారం ఆయన ప్రారంభించారు. గీతంలోని ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, ఫార్మశీ తదితర విభాగాల విద్యార్థులకు అవసరమైన సమకాలీన నైపుణ్యాలను, అందుకు సంబంధించిన ఆన్‌లైన్ కోర్సులు, వివిధ కంపెనీల నియామక ప్రక్రియలను ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలను ఈ ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల నైపుణ్యాల ఆధారంగా ప్రాంగణ నియామకాలలో భారీ వేతనం లభిస్తుందని ఈ కారణంగా ప్రతి విద్యార్థి నిరంతరం పరిశ్రమల అవసరాలను గమనిస్తూ అదనపు నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో గీతం అకడమిక్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డైరక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డైరక్టర్ వికాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## డిప్యూటీ స్పీకర్ ని అభినందించిన డిప్యూటీ సీఎం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన విజయనగరం శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం మధ్యాహ్నం కలిసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట బూడి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# వార్డు అభివృద్ధే ప్రథమ కర్తవ్యం

- రూ.19.95 లక్షలతో రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన
- ఇప్పటికే నిర్మాణాల్లో పలు అభివృద్ధి పనులు
- సమస్యలు పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత
- 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వార్డు అభివృద్ధి, సమస్యలు పరిష్కారించడమే తన ప్రథమ కర్తవ్యమని జీవీఎంసీ 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చెప్పారు. మంగళవారం ఆయన పీతలవానిపాలెం గెడ్డలో 19.95 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ కార్పొరేటర్ గా పదవి చేపట్టనప్పటి నుంచి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. న్యూరేసపువానిపాలెం జీవీఎంసీ స్కూలుకు కోటి 34 లక్షల రూపాయలతో స్మార్ట్ స్కూల్ గా తేర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే వార్డులో పలు రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశామన్నారు. వార్డు లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు మంజూరకు కృషి చేయడం జరుగుందన్నారు. దశల వారీగా వార్డు సమస్యలు పరిష్కారించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సైట్ సూపర్ వైజర్ రామారావు, సాయి, పీతల మధుసూదనరావు, ఒమ్మి గోవింద్, నుడగల గణపతి, పెసల శ్రీను, వియ్యపు ఎర్రజి, బొబ్బిలి రవి, డొక్కరి రమణ, మళ్ళ రవి, నక్క మహేష్, పీతల తిరుమల, పీతల రామ్ కుమార్, కాంట్రాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

## అక్కౌంట్స్, ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష

కాంట్రాక్టులకు ఎంత సొమ్ము చెల్లించాలి, ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంత చెల్లించాము అలాగే 2022-23 యొక్క బడ్జెట్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కౌంట్స్ లోని బిల్లులు ఏ విధంగా ఆడిట్ చేస్తారు ప్రీ ఆడిటా, పోస్ట్ ఆడిట్ చేస్తారా, ఆడిట్ అబ్జక్షన్ సకాలంలో పరిష్కరిస్తున్నారా అని ఆరా తీసారు. సెక్షన్ కు వచ్చే బిల్లులు అన్ని చేక్లిస్ట్ ప్రకారం చెల్లించాలని ఆదేశించారు. ఈ విభాగంలో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు, వారి విధులు అడిగితెలుసుకున్నారు. తదుపరి పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి వారి విధులతో పాటూ బిల్డింగ్ ప్లాన్ యొక్క అనుమతులు ఏ విధంగా మంజూరు చేస్తారని, ప్లానింగ్ సెక్షన్ ద్వారా జివిఎంసి ఆదాయం ఏ విధంగా సమకూర్చుకుంటారని ఆరా తీయుగా ప్లాన్ యొక్క అనుమతులు ఆన్ లైను ద్వారా నిర్వహిస్తున్నామని, నగరంలో ఆక్రమణలు, అనధికార కట్టడంలు తొలగింపు వంటి పనులు నిర్వహిస్తామని, బిల్డింగ్ లైసన్స్ లు, హోర్డింగ్ లు, ప్రకటనలు ద్వారా జివిఎంసి కి ఆదాయం లభిస్తుందని అధికారులు కమిషనర్ కు వివరించారు.

## పటిష్ట చర్యలతో విషజ్వరాలను కట్టడి చేశాం



అమరావతి: విషజ్వరాలతో మరణాలు రాష్ట్రంలో సంభవించలేదని, విషజ్వరాలను సమర్థవంతంగా కట్టడి చేయగలిగామని వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజనీ ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం.. వైద్యారోగ్య శాఖల నాడు-నేడు స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆమె ప్రసంగించారు. గత ప్రభుత్వంలో(2015-19 మధ్య) 74 వేలకు పైగా మలేరియా కేసులు నమోదు అయ్యాయి. కానీ, ఈ ప్రభుత్వంలో నాలుగు వేల కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. భారీ వర్షాలు, వరదలు పొటెత్తినా కూడా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుని విషజ్వరాలను రికార్డు స్థాయిలో కట్టడి చేయగలిగామని విడదల రజనీ తెలియజేశారు. ప్రాణాంతకంగా మారుతున్న మలేరియా కట్టడి కోసం కూడా చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్న ఆమె.. ఆరోగ్య శ్రీ పథకాన్ని గత ప్రభుత్వం నీరుగార్చిందని, కానీ.. జగనన్న ప్రభుత్వం మాత్రం డెంగ్యూ, మలేరియాలను ఆరోగ్యశ్రీలో చేర్చిందని చెప్పుకొచ్చారు. అదే విధంగా విష జ్వరాల నియంత్రణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం, ప్రత్యేక బృందాల క్యాంపులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఆమె లేవనెత్తారు. గత ప్రభుత్వం దోమలపై దండయాత్ర పేరుతో చాలా ఆర్భాటాలు.. ప్రజాధనాన్ని దుబారా చేసిందని మంత్రి రజనీ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆనాడూ 'దోమలపై దండయాత్ర' సందర్భంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రకటనను సైతం ఆమె చదివి వినిపించారు.

మొదటి పేజీ తరువాయి

# దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా కూడా లేదు

ఒడి పథకం ఓ విప్లవాత్మక ముందడుగు. దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా కూడా లేదు. అమ్మ ఒడితో మూడేళ్లలో 84లక్షల మంది పిల్లలకు లబ్ది చేకూరింది. అమ్మ ఒడి పథకానికి రూ.17వేల కోట్లకు పైగా ఖర్చుపెట్టాం. జగనన్న గోరుముద్ద పథకంతో పౌష్టికాహారం అందిస్తున్నాం. గోరుముద్ద పథకానికి ఏడాదికి రూ.1800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విద్యాకానుక కింద రూ.886 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విద్యాకానుకలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నాం. 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు ఇస్తున్నాం. సరుకుల బిల్లులను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదు. మన ప్రభుత్వం వచ్చాక ఆయాల గౌరవ వేతనం వెయ్యి నుంచి 3వేలకు పెంచాం' అని తెలిపారు.

ప్రపంచంలో విద్యావవస్థ వేగంగా మారుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విద్యారంగంలో నాడు-నేడుపై అసెంబ్లీలో సీఎం జగన్ ప్రసంగిస్తూ.. ఏపీలో విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టామన్నారు. రాజకీయ దుర్బుద్ధితో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయి, ఇప్పుడు తమ ప్రభుత్వం వచ్చాకా ఎలా ఉన్నాయనేది పరిశీలించాలని తెలిపారు. 'గతంలో కార్పొరేట్ స్కూళ్లకు మేలు కలిగించేలా విధానాలు ఉండేవి. డ్రాప్ ఔట్ రేట్ పెరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మేం వచ్చాక విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టాం. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నాం. చంద్రబాబు సొంతూరు నారావారి పల్లెలోనూ స్కూళ్లను పట్టించుకోలేదు. కుప్పంలో స్కూళ్లు దీనావస్థలో ఉండేవి. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం. మనబడి నాడు-నేడు ద్వారా 57వేల స్కూళ్లు, హాస్టళ్ల అభివృద్ధికి రూ.16వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఉన్నత విద్యను హక్కుగా మార్చాం.' అని వ్యాఖ్యానించారు.

**బసవతారకం ఆస్పత్రిలో కూడా ఆ మాటలు వినిపిస్తున్నాయి: సీఎం జగన్**

వైద్యరంగంలో నాడు-నేడుతో భారీ మార్పులకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో వైద్యరంగంలో నాడు-నేడుపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'దివంగత నేత వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చారు. చంద్రబాబు హయాంలో వైద్యరంగాన్ని అసలు పట్టించుకోలేదు. నెట్‌వర్క్ ఆస్పత్రుల బిల్లులను గత ప్రభుత్వం చెల్లించలేదు. మేం వచ్చాక ఆరోగ్యశ్రీ బకాయిలన్నీ చెల్లించాం. మన తన బేధం లేకుండా.. బాలకృష్ణ నడుపుతున్న బసవతారం ఆస్పత్రికి గతంలో కన్నా ఇప్పుడే టైం టు టైం ఆరోగ్యశ్రీ డబ్బుల్ని ఇస్తున్నాం. చంద్రబాబు హయాంలో కన్నా.. జగన్ హయాంలోనే బసవతారకం ఆస్పత్రికి బిల్లలు సకాలంలో వస్తున్నాయన్న మాట అక్కడ కూడా వినిపిస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో ఎలుకలు కొరికి పిల్లలు చనిపోవడం చూశాం. సెల్‌ఫోన్ లైటింగ్‌లో ఆపరేషన్‌లు చేయడం చూశాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి అనేక చర్యలు చేపట్టాం. 5లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ వర్తింపజేశాం. ఇప్పుడు 90శాతం మందికి పైగా ఆరోగ్య శ్రీ పరిధిలో ఉన్నారు. వైద్యరంగంలో నాడు-నేడు కింద రూ.16,255 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకూ విప్లవాత్మక మార్పులు తెచ్చాం.

ప్రతి గ్రామంలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నాం. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలను 3,118కి పెంచాం. ఫ్యామిలీ డాక్టర? కాన్సెప్ట్ తీసుకువస్తున్నాం. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో వైద్యరంగంలో 45వేల ఉద్యోగాలు కల్పించాం. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నాం. మెడికల్ కాలేజీల కోసం రూ.12,268 కోట్లు ఖర్చుపెడ్తున్నాం' అని సీఎం జగన్ తెలిపారు.

# భక్తుల అరచేతిలో 'తిరుమల మార్గదర్శిని'

తితిదే ఈ క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తం చేస్తోందన్నారు. భక్తులు బస్టాండ్‌లో దిగి సీఆర్వో, అదనపు ఈవో కార్యాలయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్.. ఇలా ఎక్కడికి వెళ్లాలనుకున్నా తితిదే వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచిన క్యూ ఆర్ కోడ్‌ను తమ మొబైల్ ఫోన్‌లో స్కాన్ చేస్తే చాలు.. వారికి విభాగాల వారీగా పేర్లు కనబడతాయని చెప్పారు. అందులో తాము ఎక్కడికి వెళ్ళాలో ఆ ప్రాంతం మీద క్లిక్ చేస్తే మ్యాప్ డిస్‌ప్లే అయి నేరుగా అక్కడకు తీసుకెళ్తుంది. తితిదే ఇంజినీరింగ్, ప్రజా సంబంధాల విభాగాలు రూపొందించిన ఈ విధానాన్ని ఈవో అభినందించారు. ఇది భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.. సేవా సదన్ నుంచి వివిధ ప్రాంతాల్లో సేవ చేసేందుకు వెళ్లే శ్రీవారి సేవకులు వారు వెళ్ళాల్సిన ప్రాతం కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రయోగాత్మకంగా శ్రీవారి సేవకుల ద్వారా ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలు చేయాలని పీఆర్వోని ఈవో కోరారు.

## ఆ డబ్బు ఏం చేశారో పాలకులు చెప్పాలి

సొమ్మును ఏం చేశారో పాలకులు వివరణ ఇవ్వాలి. పోలీసుల టీఏ భత్యాన్ని 14 నెలలుగా బకాయిలు పెట్టారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన చిరుద్యోగులకు వేధింపులు తప్పడం లేదు. నంద్యాలలో కానిస్టేబుల్ హత్య కేసులో ఎలాంటి పురోగతి లేదు. పోలీసులకు వీక్లీ ఆఫ్‌లంటూ సీఎం ప్రసంగాల్లో చెబుతున్న మాటలు.. వాస్తవంలో అమలు కావడంలేదు" అని మండిపడ్డారు. "సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు సిబ్బంది నెలల తరబడి పేరుకుపోయిన బకాయిలతో ఆందోళన చెందుతున్నారు. అసలు పోలీసు భద్రత కోసం జీతాల నుంచి మినహాయించిన మొత్తాలు భద్రంగా ఉన్నాయా? జమ చేసుకున్న ఆ మొత్తాన్ని ఏం చేశారో పాలకులు వివరణ ఇవ్వాలి" అని పవన్ డిమాండ్ చేశారు. అలాగే, తమ సమస్యల గురించి అడిగిన చిరుద్యోగులను వేధించడం మానుకోవాలని హితవు పలికారు. నంద్యాలలో కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసు నిందితుల్లో ఇప్పటికీ ఒకరిని కూడా అరెస్టు చేయలేకపోయారని విమర్శించారు. ఉన్నతాధికారులు సైతం సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసులకు రావాల్సిన టీఏలు, సరెండర్ మొత్తాల్ని సకాలంలో అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## కేసులకు భయపడం.. జగన్ నేరచరిత్రపై పోరాడతాం

అన్న క్యాంటీన్‌ను అడ్డుకొని మా కార్యకర్తలపైనే కేసులు పెట్టారు. జగన్‌ను కూడా తరిమికొట్టే రోజు వస్తుంది. కొందరు పోలీసులు బాధ్యత మరచి ప్రవర్తిస్తున్నారు. 175 స్థానాల్లోనే కాదు.. పులివెందులలోనూ గెలుస్తామని సవాల్ చేస్తున్నా. పోలవరం, అమరావతిపై అసెంబ్లీ సాక్షిగా జగన్ అబద్ధాలు చెబుతున్నారు" అని మండిపడ్డారు. ఆ 10శాతం మంది పోలీసులతోనే సమస్య "పోలీసులు మానవ హక్కుల్ని కాలరాస్తున్నారు. తెదేపా సంపద సృష్టిస్తే.. వైకాపా విధ్వంసం చేస్తోంది. ఆ విధ్వంసాన్ని అడ్డుకుంటే తప్పుడు కేసులు పెడుతున్నారు. కేసులు పెడితే భయపడతామని జగన్ అనుకొంటున్నారు. పులివెందుల బాంబులకు భయపడేవారు ఎవరూ లేరు. కేసులకు భయపడం, ప్రజాసమస్యలపై పోరాడతాం. ప్రజల కోసం పోరాడే పార్టీ మాది. మీరు పెట్టిన కేసులు మమ్మల్ని ఏమీ చేయలేవు. కుప్పం అన్న క్యాంటీన్ ఘటనలో తెదేపా నేతలపై కేసులు పెట్టారు. కొందరిపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. తెదేపా నేతలపై వివిధ సెక్షన్లకింద పెట్టిన కేసులు దారుణం. మీరు దాడులు చేసి తిరిగి తెదేపా నేతలపైనే కేసులు పెట్టారు. పోలీసుల్లో 90శాతం మంది మంచివాళ్లే. 10శాతం పోలీసులతోనే మాకు సమస్య. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే పోలీసు అధికారుల్ని వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.


# 74 వ జాతీయ హిందీ పక్షోత్సవ దివస్ కార్యక్రమం




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : 74 వ జాతీయ హిందీ పక్షోత్సవ దివస్ ఏడవ రోజు జీవీఎంసీ పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో ఆదర్శ హిందీ ప్రేమి మండలి మరియు పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాల సంయుక్తంగా పక్షోత్సవాల పురస్కరించుకుని హిందీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ వ్యవస్థాపక అధ్యక్షుడైన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు వ్యాసరచన పోటీ డిబేట్ పద్య పఠనం సూక్తులు హిందీలో వివరించి చెప్పారు. ఆరవ ఏడవ తరగతి చెందిన విద్యార్థులు హిందీలో జాతీయ గీతాలను ఆలపించి అందరిని అబ్బుర పరిచారు ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఆదర్శ హిందీ ప్రేమి మండల గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు ఆదర్శ హిందీ ప్రేమి మండల వ్యవస్థాపక అధ్యక్షులుకె ఎస్ ఆర్ కృష్ణా రావు పాల్గొని విద్యార్థులకు హిందీ భాష యొక్క ఆవశ్యకతను తెలియజేశారు ముఖ్య అతిథి గంటా నూకరాజు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలోని కి వెళ్ళినా ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరితో సంభాషించవచ్చునని అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆర్మీలో ఉద్యోగాలు పొందాలంటే హిందీ భాష రావాలని తెలియ చెప్పారు. స్కూల్ హెచ్ ఎం తిరుమలి శ్రీదేవి మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం లో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని జాతీయ భాషగా హిందీ గుర్తించారని అధిక సంఖ్యలో హిందీ మాట్లాడ తారని తెలియచెప్పారు.

ఈనెల 29వ తేదీన గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. అనంతరం ఆదర్శ హిందీ ప్రేమి మండలి వారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పండిట్ నెహ్రూ హై స్కూల్ హెచ్ఎం తిరుమల శ్రీదేవి నీ అలాగే హిందీ ఉపాధ్యాయుడు బి.సత్యరాజుని హిందీ ప్రేమి మండలి సభ్యులు సన్మానించారు.

# ఏపీపీగా దేవానందరావు నియామకం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది వడ్లపాటి దేవానందరావు 12వ అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో దాఖలయ్యే అన్ని క్రిమినల్ కేసుల్లో ఆయన ప్రభుత్వం తరపున వాదిస్తారు. దేవానందరావు పలు ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు న్యాయ సలహాదారునిగా సేవలందిస్తున్నారు. ఆయన ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగుతారు. ఆయన నియామకం పట్ల రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కె.రామజోగేశ్వరరావు, కౌన్సిల్ సీనియర్ సభ్యుడు ఎస్.కృష్ణమోహన్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వైద్యుల రవీంద్ర ప్రసాద్, కార్యదర్శి యల్లపు వేణుగోపాల్ తదితరులు హర్షం ప్రకటించారు.



# పలు పథకాలను రద్దు చేసి దళితులకు ద్రోహం

### - మాడుగుల టీడీపీ ఇంఛార్జీ పీవీజీ కుమార్



మాడుగుల / దేవరాపల్లి, (విజయ భాను న్యూస్) : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ పథకాలను రద్దు చేసి దళితులకు ద్రోహం చేశారని మాడుగుల టిడిపి ఇన్చార్జి పివిజి కుమార్ ఆరోపించారు. మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా సాంబమూర్తి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టిడిపి హయంలో 2018,2019 బడ్జెట్లో ఎస్సీ వర్గాల అభివృద్ధి కొరకు 14,367 కోట్ల కేటాయించి 90 శాతం మిగులు ఎస్సీల సంక్షేమానికి ఖర్చు పెట్టింది. అలాంటిది ఈ జగన్ రెడ్డి 2020-21 బడ్జెట్లో 15,735 కోట్లు కేటాయించామని చెప్పుకుంటూ 7,565 కోట్లు ఎస్సీల సంక్షేమం కొరకు కాకుండా ఇతర కార్యక్రమాలకు మళ్లించి ఎస్సీలకు తీరని లోటు తెచ్చి అన్యాయం చేశారన్నారు . చంద్రబాబు నాయుడు ఎస్సీలకు సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ కేటాయింపు జరిపితే, ఈనాడు జగన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్లు లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీలకు లబ్ధి చేకూర్చే భూమి కొనుగోలు పథకం, అంబేద్కర్ విదేశీ విద్య ఇలాంటి పథకాలు ఎన్నో టిడిపి హయాంలో అమలు జరిగితే, జగన్ రెడ్డి మాత్రం ఈ పథకాలను రద్దు చేసి ఎస్సీ ఎస్టీలకు తీరని లోటు తెచ్చి అన్యాయం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యార్హత కలిగి డ్రైవింగ్ లో అనుభవం ఉన్న వాళ్లకి 1739 మందికి ఇన్నోవా కార్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చి ఉపాధి కల్పించారు. కానీ ఈనాడు ఈ జగన్ రెడ్డి ఎస్సీ ఎస్టీలకు ఉపాధి లేకుండా చేశాడని ధ్వజ మెత్తారు. దళితులపైన దమనకండ చేసిన ఘనత జగన్ రెడ్డికి దక్కిందన్నారు . ప్రశ్నించిన వారిని వేధించడం, హత్యలు చేయించడమే పనిగా పెట్టుకుని జగన్ రెడ్డి దళితులకు వ్యతిరేకని, దళిత ద్రోహి అని నిరూపించుకున్నాడన్నారు . ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు,ఎస్ టి సెల్ ప్రెసిడెంట్ వంతల అప్పారావు ,కుదర గోవిందా,ఎస్సీ సెల్ పార్లమెంట్ సెక్రటరీ నందారపు కన్నబాబు, ఎస్ సి సెల్ సెక్రటరీ కోన అప్పారావు ,నందారపు మహాలక్ష్మి, అల్లంకి శంకర్రావు, ఎంపీటీసీ ఎస్ సి సెల్ లీడర్ చిన్నం దాలిబాబు, ముస్లిం మైనార్టీ సెక్రటరీ మస్తాన్, తలారి వలసయ్య ,జోడు అప్పలరాజు, నెల్లూరు బాబురావు,కొంచెం శ్రీనివాసరావు, కోరుకొండ బాబురావు, కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రత్నంపేట వద్ద కూలిపోయిన వంతెన నిర్మాణం చెయ్యండి

*- 2 వ రోజు ప్రజా పోరు యాత్ర లో డిమాండ్*

*- కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుసా ఉమామహేశ్వరరావు*

అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.పాడేరు నియోజకవర్గంలో కొయ్యూరు మండలం రత్నంపేట వద్ద కూలిపోయిన వంతెన ను వెంటనే ప్రభుత్వ అధికారులు నిర్మాణం చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు,పాడేరు అసెంబ్లీ ,పరిధిలో కొయ్యూరు మండలం, కొత్తపాడి, పాతపడి డ్ కొత్తూరు గ్రామంలో 2 వ రోజు ప్రజా పోరు యాత్ర,లో ముక్య అతిథి గా కేంద్ర కాఫీ బోర్డు మెంబెర్ , బీజేపీ గిరిజన రాష్ట్ర అధ్యక్షలు శ్రీ కురుస ఉమామహేశ్వరవు హాజరయ్యారు, స్థానిక సమస్యలు పై స్పందించారు పాతపాడి మరియు రత్నంపేట లోకూలిపోయిన బ్రిడ్జి వెంటనే ప్రభుత్వం వెంటనే నిర్మించాలి, మరియు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రహదారి నిర్మాణం చేపట్టాలని కొత్తూరు గ్రామములో ఇంటి ఇంటికి కొలయిలు వెంటనే ఎర్పాటు చయ్యాలని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన పథకాలు ప్రచారం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీ తో సాద్యం సూపరిపాలన దిశగా అడుగుల వేయడానికి బీజేపీ తో సాధ్యం అనే విషయాన్ని ప్రజలు. గ్రహించాలి అని ఆయన అన్నారు, మరియు రాష్ట్ర లో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక విధానాలకు వెతిరేకంగా గ్రామ గ్రామన ప్రజలను సమన్వయం ప్రజలు కు తెలిపేందుకుకె ఈ ప్రజాపోరు యాత్ర ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన వివరించారు, వైసీపీ అధినేత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి, పాలన సాగుతోందని ఆయన విమర్శించారు, 2వరోజు ప్రజా పోరు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు శ్రీ ఎం అప్పలరాజు ,అధ్యక్షతన గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి అరిమేల రాజు, జిల్లా ఇంచార్జి సల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమృతపురం లో పకృతి వ్యవసాయం పై

## రైతులకు సలహాలు సూచనలు



సబ్బవరం(విజయభాను న్యూస్) : మండలంలోని అమృత పురం గ్రామంలో మంగళవారం ఉదయం ప్రకృతి వ్యవసాయంపై జర్మనీ ప్రతినిధి మరియు అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం వారి బృందం గ్రామంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్య కుమారి, రామునాయుడు, సర్పంచ్ బైలిపూడి గౌరి, రామారావు, యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు,బోను గంగునాయుడు మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు చీపురుబిల్లి సూర్యనారాయణ, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి), మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ అప్పలనాయుడు, మండల వైసీపీ నాయకులు భేశెట్టి వెంకట్రావు, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ సబ్బవరపు నాగభూషణం, గ్రామ రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన దుకాణం తిరిగి ఇప్పించాలని కోరుతూ

## డిప్యూటీ మేయర్ శ్రీధర్ కు వినతి



గాజువాక (విజయభాను న్యూస్): తన కుటుంబంలో గత రెండు తరాల నుంచి తనకు సంక్రమించిన గాజువాక కనితి రోడ్ వాణిజ్య సముదాయంలో తన దుకాణం ఆక్రమణ గురైందని విశాఖ నగర వైకాపా ప్రధాన కార్యదర్శి 60 వ వార్డు గౌరీ సేవా సంఘం అధ్యక్షులు సరగడం పత్నిరావు తన ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ నీ శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత 40 సంవత్సరాల నుంచి తన నాయనమ్మ అయినటువంటి సరగడం పైడితల్లి( డబ్బాల మామ్మ) డబ్బాల దుకాణాన్ని సాగించేదని కొన్నాళ్ల తర్వాత ఆమె స్వర్గస్తు లు అవ్వడంతో మా తండ్రి అయినటువంటి సరగడం అప్పారావుకు ఈ దుకాణాన్ని అప్పజెప్పడం జరిగింది. ఇలా జరుగుతున్న సమయంలో ఈ వాణిజ్య దుకాణ సముదాయాలను రహదారులను పొడిగించే ప్రక్రియలో మా దుకాణం ఎదురుగా ఉన్న పల్లా సోంబాబు అనే వ్యక్తి వ్యాపారం సాగిస్తున్న దుకాణాన్ని తొలగించడం జరిగింది. ఇదే సమయంలో సోంబాబు మా తండ్రి నిర్వహిస్తున్న దుకాణమును దౌర్జన్యంగా ఆక్రమించుకొని మాంసం దుకాణం సాగిస్తున్నారు. ఈ విషయమై మా నాన్న ఇది అన్యాయమని పలుమార్లు ప్రశ్నించగా మా నాన్నపై పదేపదే దౌర్జన్యం చేస్తూ కత్తులతో బెదిరించి భయభ్రాంతులకు గురి చేసేవాడు. ఇది అన్యాయం అంటూ ఎన్నిసార్లు ప్రశ్నించిన పై విధంగానే వ్యవహరించేవాడు. నేను కూడా అనేకమార్లు నా దుకాణం నాకు అప్పజెప్పమన అడుగగా నాపై కూడా కత్తుల నూరుతూ బెదిరించసాగాడు. తదుపరి మా నాన్న అయినటువంటి సరగడం అప్పారావు స్వర్గస్తులు కావడంతో కొంత జాప్యం ఏర్పడింది.

నాకు జరిగిన అన్యాయంపై గాజువాకజోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై ఆయన స్పందిస్తూ రెండు మార్లు మాకు దుకాణం వద్దకు వచ్చి పూర్తి విచారణ జరిపారని చుట్టుపక్కల దుకాణదారులు ఈ దుకాణం డబ్బాల మామ్మ దేనిని ఆమె గతంలో ఇక్కడ డబ్బాలు అమ్మేదని ఆమె తదనంతరం ఆమె కుమారులు అప్పారావు ఈ దుకాణం కొనసాగించే వారిని పల్లా సోంబాబు అక్రమంగా ఈ దుకాణాన్ని ఆక్రమించుకున్నారని పలువురు తెలిపారని అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఈ విషయమై తనకు తగు న్యాయం జరగలే చూడాలని వినతిపత్రంలో కోరినట్లు పత్నీరావు తెలిపారు.

# ఘనంగా గుంటూరు జన్మదిన వేడుకలు

## జీవిఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ సిటిజన్ ఫోరం అధ్యక్షులు, విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీతమ్మధారలోని తన నివాసం వద్ద అభిమానుల సమక్షంలో బర్తడే కేకే ను కట్ చేశారు.పలువురు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పలువురు నాయుకులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుంటూరు నరసింహారావు, భారతి దంపతులను గజమాలతో సత్కరించి మెమోంటో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీరాజు సంస్మర్థం ఏర్పాటు చేసిన జీవిఎన్ చార్టిబుల్ ట్రస్ట్ లోగో ను ఆవిష్కరించారు. అనంతరం గుంటూరు వెంకట న ం ి ం వ ో రా వు వ ా ట్ల ా డ ్ ం త ్ రా అభిమానులు సమక్షంలో పుట్టినరోజు వేడు కలు జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్య మని పేర్కొన్నారు. చార్టిబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్య క్రమాలను చేపట్ట నున్నట్లు చెప్పారు. విద్య, క్రీడలు, ప్లాంటేషన్, వైద్యశిబిరాలు, మినరల్ వాటర్ పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

కార్యక్రమంలో వంగా వెంకట ప్రభాకర్, నారా నాగేశ్వరావు, రామన్న పాత్రుడు, తోట దుర్గారావు, గొంతిన రూప్ మనోహర్, సాయి ప్రియా, పూజిత తదితరులు పాల్గొన్నారు

# ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా సన్యాశినాయుడు



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణంలో సతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దశరా నవరాత్రి ఉత్సవ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. మంగళవారం జీవీఎంసీ బీశెటీ అప్పారావు కల్యాణ మండపంలో జరిగిన ప్రమాణ స్వీకా రానికి ముఖ్య అతిథిగా దాడి జయవీర్ , పీలా రాంబాబు, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ నూతన ఉత్సవ కమిటీ ఛైర్మన్ గా కర్రి సన్యాశినాయుడు ఆయనతోపాటు శ్రీ కనకదుర్గ అమ్మవారి దశరా నవరాత్రుల ఉత్సవకమిటీ సభ్యులుగా, యుతులు పాలిమేర మణి,దొడ్డి రవి,ఆళ్ళ సూరిబాబు, పెంటకోట శ్రీనువాసరావు, పొలమరశెట్టి కాళిదాసు,భీశెట్టి సంతోష్,దాడి అప్పలనాయుడు, పెంటకోట లక్ష్మీనారాయణ, సూరిశెట్టి హృదయ్ లు పాలకవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారు. అలాగే శరన్నవరాత్రుల ఉత్సవ పోస్టర్,పాంప్లెట్ కూడా కమిటీ పి.వి.రమణ (వ్యవస్థాపకులు), కాంద్రేగుల నాయుడు (నిర్వాహకులు), ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ ప్రతినిధులు. కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు. కొణతాల మురళీకృష్ణ. పాలిమేర శ్రీను. దాడి కృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, సూరిశెట్టి నర్సింగ్ రావు, కే యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

'నీరే సమస్త జీవులకు ప్రాణం/ అశ్రద్ధ చేస్తే తప్పదు జలరణం/ నీరు మనకు ఎంతో పదిలం/ నిర్లక్ష్యం చేస్తే జీవజాతి శిథిలం/ పొదుపు చేయకపోతే నీరు/ చివరకు మిగిలేది కన్నీరు' అంటాడో కవి. ఈ సృష్టిలో జీవరాశుల మనుగడకు నీరే ప్రాణాధారం. జలం లేనిదే జీవం లేదు. నీటిలోనే జీవం అంకురించింది. నీటితోనే ప్రకృతి మనుగడ కొనసాగుతోంది. పరిశుభ్రమైన నీరు ఆరోగ్యానికి ఆయువు పట్టు. మానవ నాగరికత అంతా జల వనరులతోనే ముడిపడి వుంది. నీరున్న చోటే మనుషులుంటారు. వారు తాగడానికి, తిండి గింజలు పండించుకోడానికీ నీరు కావాలి. కనుకనే చరిత్రలో విలసిల్లిన నాగరికతలన్నీ నీటి లభ్యత వున్న చోటనే వృద్ధి చెందాయి. ఇది చరిత్ర చెప్పిన సత్యం. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమందికి తాగడానికి నీరులేక దాహంతో అల్లాడిపోతుంటే... నీటి లభ్యత వున్న చోట్ల ఆ నీటిని వృధా చేస్తున్నాం. వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. నీటి కొరత, నీటి కాలుష్యం, పారిశుద్ధ్య లోపాల వలన అనేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మన దేశంలో కోట్లాది మంది ప్రజలు స్వచ్ఛమైన నీరులేక బాధపడుతున్నారు. అందుబాటులో ఉన్న నీరు కలుషితాలతో మనిషి, ప్రకృతి కూడా అనారోగ్యం పాలవుతున్నాయి.

'ఓ నలుగురు/ నీటికి ఊపిరాడకుండా చేసి/ పట్టపగలే భుజాలపై మోసుకెళ్తూ/ తెలిసీ తెలియని తనంతో/ నీరంటే మనిషి గుండె కాయని తెలియక/ బతికుండగానే మంటల్లోకి తోసేస్తున్నార'ని ఓ కవి వాపోతాడు. భూమిపై మూడొంతుల నీరున్నా... నిరుపేద నుంచి సంపన్నుని వరకు, పేద దేశం నుంచి పెద్ద దేశం వరకు నీటికి కటకట తప్పడంలేదు. 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 180 కోట్ల మందికి పైగా నివాసిత ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందని అంచనా. వ్యవసాయంతో సహా ఇతరత్రా అవసరాల కోసం నీటి కొనుగోళ్లు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. నిపుణుల అంచనా ప్రకారం... నీరు మార్కెట్ వస్తువుగా మారిపోయింది. దీంతో 'నీరు ఒక అవసరమే కాని హక్కు కాదు' అని సెలవిస్తున్నారు నయా ఉదారవాద విధాన కర్తలు. నీరు హక్కు అయితే... దాన్ని మనకు అందించే బాధ్యత ప్రభుత్వానిది. అదే ఒక అవసరమైతే... దాన్ని మనమే సమకూర్చుకోవాల్సి వుంటుంది. అదీ 'అవసరానికి', 'హక్కు'కి ఉన్న తేడా. ప్రస్తుతం మన దేశంలో ఏటా 1.8 లక్షల కోట్ల మంచి నీటి వ్యాపారం నీళ్ళ బాటిళ్ల అమ్మకాల ద్వారా జరుగుతోంది. 2023 నాటికి ఇది 4.5 లక్షల కోట్లకు చేరుతుందని ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంచనా. వాటర్ ప్యూరిఫైయర్ల ద్వారా జరిగే వినియోగం దీనికి అదనం. ఇదంతా కలిసి లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి దండుకుంటున్నారు. ప్రజలకు తాగునీటిని తన బాధ్యతగా అందించవలసిన పని చేయకుండా... దాన్ని 'అవసరం'గా మార్చి, కార్పొరేట్ సంస్థలకు లాభాలను సమకూర్చి పెడుతున్నాయి.

దేశంలో 80 శాతం వ్యాధులు కేవలం రక్షిత మంచినీరు అందుబాటులో లేనందు వల్ల వస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుంటే, మన పాలకులు పోటీపడి కార్పొరేట్ సంస్థలకు నీటిని ధారాదత్తం చేస్తున్నారు. దీని నుంచి ప్రజలను కాపాడి, రక్షిత నీరు అందుబాటులో వుందని నిర్థారించడానికి నీటి పర్యవేక్షణ ఒక మార్గం. నీటిని పర్యవేక్షించడమంటే తాగునీటిలో ఏ రసాయనాలున్నాయో తెలుసుకోవడం ముఖ్యం. అలా చేయడం వల్ల నదులు, సరస్సులు, ప్రవాహాలు ఇతర నీటి వనరులు పరిశుభ్రంగా వుంచబడతాయి. నీటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్న ఉద్దేశ్యంతోనే 'ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం' జరుపుకుంటున్నారు. నీటి వనరులను పరిరక్షించే విధంగా ప్రజలను చైతన్యపరచడం, వారి అవగాహన పెంపొందించడం దీని లక్ష్యం. 'ఊపిరాడకుండా చేస్తున్న వాళ్ళకు/ ప్రతిరోజు ఊపిరిపోసే దివ్యౌషధం/ నీరేనన్న నాలుగు మంచిమాటలు/ నువ్వో నేనో చెప్పాలి/ నీటిదీపం ఆరిపోకుండా చేతులడ్డుంచి/ తరతరాలకు వెలుగునివ్వాలి' అంటాడో కవి. మంచి చెడ్డలు మాటలవల్ల తెలియవు. చేతలవల్లనే వ్యక్తమౌతాయి. ఆ దిశగా చైతన్యవంతం కావాలి. నీరు లేకపోతే నీవు లేవు, నేను లేను. కనుక, భవిష్యత్తరాల కన్నీటిని తుడవాలంటే... నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి.



*జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ లో జరిగిన 10 కోట్ల అవినీతి పై విచారణ జరిపించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.*
*ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ మొదలగు వారు పాల్గొన్నారు.*

## విశాఖలో కదం తొక్కిన జర్నలిస్టులు

- కోర్కెల దినం విజయవంతం
- వారం రోజుల్లో అక్రిడేషన్ల సమస్య పరిష్కారం
- సమస్యలపై కలెక్టర్ హామీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలో జర్నలిస్టులు మంగళవారం కదం తొక్కారు, కోర్కెల దినం విజయవంతమైంది. జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున హామీ ఇచ్చారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించాయి.అనంతరం కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా అక్రిడేషన్ల సమస్యను ప్రధానంగా కలెక్టర్ కు వివరించారు.వెంటనే ఆయన డీపీఆర్ఓ మణిరాంను రప్పించి ఈనెల 27వ తేదీలోగా ఆ సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.1994,2005 జర్నలిస్టుల స్థలాల సమస్యకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు. జర్నలిస్టులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు,బీమా,పింఛన్ సదుపాయం,ఆటాక్స్ కమిటీల నియామకం వంటివి చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నగర అధ్యక్షులు పి. నారాయణ్,బ్రాడ్కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఫెడరేషన్ నాయకులు ఎ.సాంబశివరావు,శివప్రసాద్,దాడి రవికుమార్,కామాకుల మురళీకృష్ణ,జి శ్రీనివాసరావు,మధు,బొప్పన రమేష్, రాజశేఖర్,ఎమ్మెస్సార్ ప్రసాద్,చింతా ప్రభాకర్,ఆనంద్ కృష్ణమూర్తి, నగేష్, శివరాం, కడలి ప్రసాద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్యం

వార్డులో పరిశీలించి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు తదితర విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. వై. శివ నాగేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి, లారస్ ల్యాబ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### మనసు మాట వినదు

మనసుపై ఆధిపత్యం సాధించినవాడే విజయుడు
మానసిక చిత్తవృత్తులను నిరోధించటమే మహారాజయోగం
మనిషి నడవడిక మనసుపై ఆధారం
మనసే మనిషికి మకుటంలేని మహారాజు
స్పందించటం మనసు లక్షణం
నిలకడలేనితనం దీని దుర్గుణం
విసుగు, విరామం లేకుండా అవిశ్రాంతంగా
ఊసరవెల్లిలా దేహాన్ని, రూపాన్ని,
బుద్ధిని బట్టి లక్షణాలను మార్చుకుంటుంది
మనసు అనురక్తికి అంతు లేదు
మనిషిని కీలుబొమ్మను చేసి ఆడిస్తుంది
మనసుకు అభ్యాసాన్ని అలవరిస్తే,
దివ్యత్వాన్ని అందిస్తుంది
మనసుతోనే పరమాత్మను చూడగలం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

| మాసం : భాద్రపద; తిథి : ఏకాదశి రా.10.22; పుష్యమి రా.11.52; ఉ.వ.6.10ల 7.56. | బుధవారం 21-09-2022 |
|---|---|

a **మేషం** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. b **వృషభం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయా ణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు.C **మిథునం:** వైద్యులకు శస్త్ర చికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవ సరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండ టం మంచిది. d **కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరు ద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు , నేర్పు అవసరమని గమనించండి. రాజకీయ రంగాల్లో వారు ప్రత్య ర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. e **సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. f **కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసు కుంటాయి.g **తుల** : వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదు ర్కొంటారు. h **వృశ్చికం** : ఆపరిష్కృతమై మీ సమ స్యలు పరిష్కార దిశగా పయ నిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమ వుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు.i**ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు.j**మకరం** :ఉపాధ్యా యులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వాతా వరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకా గ్రత అవసరం. స్త్రీలకు అలం కారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. k **కుంభం** : కొత్త అనుభవం ఎదురై నందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరు తుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.L **మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో పునారాలోచన మంచిది.

# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయినా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్త ప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘ వేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్న భట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లి దండ్రులుపెట్టిన పేరు వెంకట నాథుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు.

వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగ తుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాథునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాథుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.


సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్య పోయాడు. అతని మేధాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం

## సంకీర్తన

చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకట నాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి. వయో భారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాథుని ఒక రోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది.

రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకట నాథుడు.

గురువుగారి కోరికను తీర్చలేక పోతున్నం దుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరుకున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.



## యువతికి లాప్‌టాప్ అందజేత

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : డా.తుమ్మల సత్యనారాయణ రెడ్డి , సరోజలు 30 వేలు విలువ చేసే కంప్యూటర్ లాప్ టాప్ ను బి.టెక్ విద్యార్థినికి చదువు నిమిత్తం అందజేశారు. భీమిలికి చెందిన విక్రమాదిత్య అనే యువకుడి చొరవతో ఎస్.ఓ.ఎస్ సమీపంలో నివసిస్తున్న మూర్తి కుమార్తె ఈశ్వరి బి.టెక్ ద్వితీయ సంవత్సరం పై చదువుల నిమిత్తం స్థానిక వైద్యులు అయిన డా. ఎన్. ఎల్.రావు చేతుల మీదుగా అందజేసారు.ఈ సందర్భంగా ఎన్. ఎల్.రావు మాట్లాడుతూ ఆ యువతి ప్రాజెక్ట్ వర్క్ ఉన్నత చదువుల కోసం సహకరించిన సత్యనారాయణ రెడ్డి, సరోజ , విక్రమాదిత్యాలకు కృతజ్ఞతలు తెలిపి ఆ విద్యార్థిని ఉన్నత చదువులకు ఎటువంటి సహకారం అయినా అందిస్తానని హామీ ఇచ్చారు.

### నేడు మెగా రక్తదానశిబిరం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : నేడు భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ & ఓఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం నిర్వహించనున్నట్లు మణికంఠ బ్రదర్స్ ఆదిమూలం నాగరాజు,సత్యనారాయణ లు తెలిపారు. కీర్తిశేషులు ఆదిమూలం రామారావు జ్ఞాపకార్థం తలసేమియా చిన్నారుల కోసం తగరపు వలస బంగ్లామెట్ట,శ్రీ మణికంఠ ప్రోసెసింగ్ యూనిట్ దగ్గర ఈ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు.

## బీసీ సాధికార సమితి రాష్ట్ర మెంబర్ గా అడ్డూరి శంకర్

### మంత్రి బండారుకు కృతజ్ఞతలు తెలిపిన శంకర్




పరవాడ (విజయభాను న్యూస్) : మాజీ ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అశీర్వాదంతో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి సిఫార్స్ మేరకు బిసి సాదికార సమితి కమిటీల రాష్ట్ర మెంబర్ గా అడ్డూరి శంకర్ ను టిడిపి పార్టి అదిష్టానం నియమించింది..అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం తాణాం గ్రామానికి చెందిన అడ్డూరి శంకర్ కు ఈరాష్ట్ర పదవిరావడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేసారు. ఈసందర్భంగా రాష్ట్ర బిసి సాదికారక సమితి కమీటి మెంబర్ అడ్డూరి శంకర్ మాట్లడుతూ నాపై నమ్మకంతో నన్ను రాష్ట్ర బిసి సాదికారక సమితి కమిటి మెంబర్ గా నియమించినందుకుగాను మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి, మాజీ జడ్పిటీసి పైల జగన్నాధరావు, పెందుర్తి టిడిపీ ఇంచార్జి బండారు అప్పలనాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

## మల్లవరంలో తాగునీటికి ఇబ్బందులు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : పది రోజులుగా రక్షిత నీటి పథకం పని చేయకపోవడంతో మాకవరపాలెం మండలం మల్లవరం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి పథకం బోరు అడుగంటడంతో పని చేయడం లేదు. దీంతో కుళాయి నుంచి నీరు విడుదల చేయడం లేదు. దీంతో మల్లవరం ఎస్సీ కాలనీలో ఉన్న బోరు వద్ద మహిళలు నీటి కోసం అఅవస్థలు పడుతున్నారు. ఉన్న ఒక్క బోరు నుంచి నీరు అరకొరగా వస్తుండటంతో పక్కనే ఉన్న వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నామని మహిళలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని మల్లవరం వాసులు కోరుతున్నారు.

## కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన ఏఎస్పీ



కొయ్యూరు (విజయభాను న్యూస్) : చింతపల్లి ఏఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ కొయ్యూరు, మంప పోలీస్‌స్టేషన్లలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం నాటు సారా, గంజాయి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు వివరించి, జాగ్రత్తలు తెలిపారు. అనంతరం స్టేషన్ చుట్టుపక్కల పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## రాష్ట్ర బీసీ విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి అట్టా

### నేడు అట్టా సన్యాశి అప్పారావు ప్రమాణ స్వీకారం





పరవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బండారు సత్య నారాయణమూర్తి సిపార్స్ మేరకు రాష్ట్ర బిసి అర్గనైజింగ్ విభాగం సెక్ర టరీగా పరవాడ మండలం ఇ.బోనంగి పంచాయితీకి చెందిన పర వాడ జడ్పిటిసి అభ్యర్ధి అట్టా సన్యాశి అప్పారావును టిడిపి పార్టి అదిష్టానం నియ మించిన సంగతీ అందరికీ తెలిసిందే..నేడు విజయ వాడ కన్వెన్స న్ లో అట్టా సన్యాశి అప్పారావు ప్రమాణస్వీకారం చేస్తారు అని అట్టా అభి మానులు మంగళవారం తెలియ పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, విశిష్ట అతీథిగా రాష్ట్ర టిడిపీ అద్యక్షులు కింజరాపు అచ్చెం నాయుడు హజరు అవుతారు అని తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవి కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అద్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు, మాజీ మంత్రి వర్యులు బండారు సత్య నారాయణ మూర్తికి రాష్ట్రబిసి విభాగ అర్గనైజింగ్ సెక్ర్యటరీ అట్టా సన్యాశి అప్పారావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో 'రుణ యాప్' పై అవగాహన సదస్సు



అన్నవరం (విజయభాను న్యూస్) : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఇటీవల కాలంలో "రుణ యాప్" లపై అవగాహన లేక అనేక ఆత్మహత్యలు జరుగుతున్న తరుణంలో "రుణ యాప్" లపై జరుగుతున్న మోసాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఘంటసాల వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.



అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ సిబ్బంది కే.రమ్యశ్రీ, బి.ఉమా ఆంజనీ దేవి ఇటీవల కాలంలో "రుణ యాప్" లపై జరుగు తున్న మోసాలపై కళాశాల విద్యార్థిని విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.ఎల్.ఎన్ మాణిక్యాంబ, సుంకర. వరప్రసాద్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ పోలీసు క్వార్టర్స్ ను సందర్శించిన కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు ఐపిఎస్

కాకినాడ (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు మంగళవారం కాకినాడ పోలీస్ కార్యాలయం వెనుక ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను అదనపు ఎస్పి పి శ్రీనివాస్, అదనపు ఎస్పీ సత్యనారాయణ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రమేష్ తో క్వార్టర్స్ మరియు పరిసరాలు, పరిసర ప్రాంతాలు చూసి తగిన సూచనలు చేయడం జరిగింది. పరిసరాల పరిశుభ్రతకు మరియు క్వార్టర్స్ లో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపినారు.పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులతో మూడు కోటర్స్ మరమ్మతులు చేయగా వాటిని పరిశీలించారు. పోలీస్ క్వార్టర్స్ మరమ్మతుల నిమిత్తం ఎస్పీ గారు పోలీస్ హౌసింగ్ బోర్డ్ వారికి నివేదించగా వారు క్వార్టర్స్ మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరిగింది, ఆ నిధులుతో మరో 6 క్వార్టర్స్ ను మరమ్మతులు చేయించమని కి ఉత్తర్వులు ఇచ్చినారు. తదుపరి ఆ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలు చూసి సంతృప్తి చెంది, అదేవిధంగా రోడ్డుకి ఇరువైపులు ఉన్న మరిన్ని క్వార్టర్స్ ను రిపేర్ చేయించడం కొరకు అధికారులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది, అంచనాలు తయారు చేయాలని డిఇని అదేశించినారు. ఆర్ఐ, ఏఆర్‌కి క్వార్టర్స్ చుట్టూ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్టుగా చూడమని ఆదేశిం చడం జరిగింది. పోలీస్ క్వార్టర్స్ చుట్టూ పరిశుభ్రంగా ఉండటం వలన క్వార్టర్స్ లో నివసించు సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆనందంగా ఉంటారని తెలిపినారు. పోలీస్ క్వార్టర్స్ కు మరమ్మతులు చేయించడం వలన క్వార్టర్స్ లో నివసించే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరిచి, ఎస్పికి కృతజ్ఞతలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పి. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ బి.సత్య నారా యణ, అంబికా ప్రసాద్, ఎస్వీ అప్పారావు, ఆర్ శ్రీహరిరవు, అప్పారావు ఇతరులు పాల్గొన్నారు.

### ఈనెల 23న ఓ క్రిడ్జ్ స్కూల్ లో గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్-2022

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలస లో. ఉన్న ఓ క్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సెప్టెంబర్ 23న గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్ 2022 నదు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 40 మంది ప్రపంచ స్థాయి విశ్వ విద్యా లయాల ప్రతినిధులుతో విద్యార్థుల తల్లితండ్రులు, మిడిల్,హైస్కూల్ విద్యార్థులతో ముఖాముఖి సరైన కోర్సు,విశ్వ విద్యాలయం ను ఎంచుకోవడం ప్రతీ విద్యార్థి కెరీర్ లో కీలకమైన నిర్ణయం గురించి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 నుండి 3 వరకు ఉంటుందని తెలిపారు. భారతదేశంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందనీ చెప్పారు. విదేశాలలోను ఇతర రాష్ట్రాలలోని విద్యార్థులు https//bit.ly/oisvuniversityfair ద్వారా ఆన్లైన్ లో ఈవెంట్ కోసం నమోదు చేసుకోవచ్చనీ చెప్పారు.

## గాజువాక హై స్కూల్ రోడ్డులో వ్యక్తి దారుణ హత్య



గాజువాక (విజయభాను న్యూస్): గాజువాక పోలీస్టేషన్ పరిధి హైస్కూల్ రోడ్డులోని పెంటయ్య నగర్లో మంగళ వారం తెల్లవారు జామున రమణ అనే వ్యక్తి దారుణ హత్య గురైయ్యాడు. చికెన్ షాప్ లో పని చేస్తున్న రమణ అనే వ్యక్తిని అదే షాపులో పని చేస్తున్న ఏసు రాజు అనే వ్యక్తి ఇనుప గొట్టంతో కొట్టి హత్యకు పాల్పడి నేరుగా గాజువాక పోలీసు స్టేషన్కు వెళ్లి ఏసురాజు పోలీసులకు లొంగిపోయాడు. ఇందుకు సంబంధించిన వివరాలను విశాఖసిటీ క్రైం ఎడిసిపి గంగాధర్ తెలుపుతూ........ గాజువాక లోని అన్నపూర్ణ చికెన్ దుకాణంలో ఏసురాజు, రమణలు పనిచేస్తున్నారు. అయితే వీరు ఉండేందుకు చికెన్ దుకాణం యజమాని గదిని ఏర్పాటు చేశారు. అయితే సోమవారం రాత్రి వీరిద్దరూ చికెన్ సెంటర్లో పని ముగించుకొని వీరుండే గదికి చేరుకొని మద్యంసేవించారు. మృతుడు రమణ కుటుంబ సభ్యుల గురించి రాజమండ్రికి చెందిన ఏసురాజు అసభ్యంగా మాట్లాడంతో అగ్రహం చెందిన రమణ ప్లాస్టిక్ బకెట్తో ఏసురాజుపై దాడి చేశాడు. ప్లాస్టిక్ బకెట్ కావడంతో ఏ విధమైన గాయం కాలేదు. దీంతో అప్పటికి గొడవ సద్దుమణిగింది. కానీ మంగళవారం ఉదయం చికెన్ సెంటర్ విధుల కోసం మేల్కొన్న వీరు రాత్రి వాగ్వాదాన్ని కొనసాగించారు.

దీంతో ఏసు రాజు పక్కనే పొయ్యి ఊదుకొనే ఇనుప గొట్టంతో రమణ తలపై బలంగా కొట్టడంతో రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఏసురాజు గాజువాక పోలీసు స్టేషనుకు చేరుకొని జరిగిన నేరాన్ని పోలీసులకు వివరించి లొంగి పోయినట్టు ఎడిసిపి గంగాధర్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులలో 'ప్రతిభను ప్రోత్సహిస్తున్న' ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విద్యార్థుల్లోని ప్రతిభా ను ప్రోత్సహించి తద్వారా, భావి సమాజంలో వాళ్ల కీలకపాత్ర నిర్వహిం చాలని ఆశయంతో విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ ప్రతి సంవత్సరం తమ సభ్యులు మరియు బ్యాంకు ఉద్యోగుల పిల్లల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందిస్తున్నారు.

ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది 2022 మార్చి/ ఏప్రిల్ నేలలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 167 మంది పిల్లలను అవార్డుకు అర్హులు గుర్తించారు. వారికి అవార్డు రూపంలో నగదు, పుస్తకాలు బహుమతిని కూడా ఇచ్చి ప్రోత్సహించారు. ఇప్పటివరకు బ్యాంకు ప్రతిభ ప్రోత్సాహకాల రూపంలో 3887 మంది పిల్లలకు ఒక కోటి 59 లక్షల 47 వేల రూపాయలు నగదు రూపంగా, దాదాపు 15 లక్షల 59 వేల రూపాయల విలు వైన పుస్తకాలు సైతం బహుమతిగా ఇవ్వడం జరిగిందని బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహ అధికారి పి.వి .నరసింహమూర్తి తెలియజేశారు. బ్యాంకు మొత్తంగా ఇప్పటి వరకు దాదాపు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు మరియు పుస్తకాల రూపంలో ఒక కోటి 75 లక్షల రూపాయలు ప్రతిభ పురస్కారాలు పేరుతో విద్యార్థులకు అందిం చింది. ఈరోజు సాయంత్రం కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బహుమతి ప్రధానం అత్యంత వేడుక నిర్వహించారు ముందుగా విశాఖ నగర పరిధిలో గల బ్యాంక్ వివిధ బ్రాంచ్ లోని 102 మంది విద్యార్థులకు నాలుగు లక్షల రూపాయలకు పైగా నగదు అవార్డులను అందజేశారు.

మూడు దశాబ్దాలకు పైగా అవిశ్రాంతంగా శ్రమిస్తు ఈ బ్యాంకు దేశ సహకార అర్బన్ బ్యాంకు రంగంలో ఉన్నత స్థానంలో నిలిపిన బ్యాంకు గౌరవ అధ్యక్షులు శ్రీ మానవ ఆంజనేయులు మార్గదర్శకత్వంలో బ్యాంకు ఇన్చార్జి చైర్మన్ గుడివాడ భాస్కరరావు బ్యాంకు ప్రధాన ఇతర బోర్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వలస కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి



అచ్యుతాపురం (విజయాభాను న్యూస్) : వలస కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము అన్నారు . మంగళవారం సిఐటియు నాయకులు వలస కార్మికుల సమస్యలపై అనకాపల్లి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారికి వినతిపత్రం అందజేశారు. సెజ్ లో గల అర్ సి ఎల్ పరిశ్రమలో పొట్టకూటి కోసం పనులకు వచ్చిన మీసాల దుర్గమ్మ అనే గిరిజన మహిళను అత్యాచారానికి గురై హత్య చేసిన నిందితుడను కఠినంగా శిక్షించాలన్నారు. నిర్భయ చట్టం రిలీఫ్ ఫండ్ బాధిత మహిళకు మంజూరు చేయాలన్నారు. సెజ్ పరిధిలో వలస కార్మికులు అనేక మంది షెడ్లలో దుర్భర జీవితాలు అనుభవిస్తూ యాజమాన్యాలు వలస కార్మికులను దోచుకుంటున్నారని, వీరు నివసిస్తున్న షెడ్లలో కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు నివసిస్తున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ప్రశాంతు తదితరులు ఉన్నారు.

# నాణ్యత లేని ఆహారంతో జాగ్రత్త

**- ప్రమాదంలో ప్రజారోగ్యం - ఆహార తనిఖీల్లో డొల్లతనం**
**- నాణ్యత లేని ఆహారం పై చర్యలు శూన్యం**
**-ఇంత జరుగుతున్న పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్**




అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు. పాడేరు పట్టణంలో దినదినాభివృద్ధి సాధిస్తుంది. దీంతో పట్టణంలో హెూటళ్ల వ్యాపారం జోరుగా సాగుతుంది.పాడేరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలతో పాటు పాడేరు జిల్లా కావడంతో పలు ప్రజలు వివిధ పనుల నిమిత్తం పాడేరు జిల్లాకు వస్తుంటారు.దీంతో పట్టణంలో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది.దీనిని ఆసరాగా చేసు కుంటున్న ఆయా హెూటళ్ల నిర్వాహకులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా ఆహార పదార్థాలు వండి పెడుతున్నారు.ప్రత్యేకించి నిత్యం రద్దీగా కనిపించే హెూటళ్లలోను ఒకటి రెండు రోజులుగా నిల్వ ఉంచిన వాటితోనే వంటకాలు చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం ప్రజా ఆరోగ్యానికి ముప్పుగా మారింది.ఆహార కల్తీల నియంత్రణపై ఆలసత్వం ప్రజలను రోగాల భారిన పడేస్తుంది.ఆహార పదార్థాల అమ్మకాల్లో హెూటళ్ల యజమాన్యం ప్రమాణాలు పాటించని కారణంగా ప్రజలకు నాణ్యత లేని నాసిరకం ఆహారం అందుతోంది.అధికారుల మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ చేతులు దులుపు కుంటున్నారు.పాడేరు పట్టణంలో 10 వరకు హెూటల్స్ ఉండగా టిఫిన్ సెంటర్లు తోపుడు బండ్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు 30 వరకు ఉంటాయి చూడనికి ఏసీలతో అందంగా ముస్తాబై ఉన్న హెూటల్స్ ఆహారం విష యంలో నాణ్యత పాటించడం లేదు ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి మళ్లీ వేడి చేసి అమ్ము తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి ఆహార భద్రత అధికారులు హెూటళ్లు తనిఖీ విషయమై నిర్లక్ష్యం వహి స్తున్నారు. అపరిశుభ్రత ప్రదేశాల్లో తయారు చేసిన ఆహార పదార్థాలు తినడం ద్వారా ఎంతో మంది ఆనారోగ్యానికి గురవుతున్నారు. హెూటళ్లలో పాడైన ఆహారం తినటం వల్ల రోగాలను కొని తెచ్చుకున్నట్టే భోజన ప్రియులను ఆసరాగా చేసుకొని పలు హెూటళ్లను రోజుల తరబడి నిల్వ ఉంచిన వాటిని తిరిగి కొత్తగా తయారు చేసి ఆహార పదార్ధాలల్లో కలుపుతున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణవ్య వస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి కల్తీ నూనె వాడటం నిల్వ నూనెతో ఆహారం విషతుల్యంగా మారి జీర్ణం కాక్కపోగా ప్రజా రోగ్యం కోసం ఆహార నాణ్యత విషయంలో మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నారు.జనం మాత్రం గ్యాస్ ట్రబుల్ కడుపునొప్పి కడుపులో మంట పేగుపూత వంటివ్యాధులు బారిన పడుతున్నారు. ఇటీవల ఇలాంటి కేసులే అధికంగా కనిపిస్తున్నాయి.

# వైద్య విద్యాస్వప్నాన్ని సాకారం చేసుకోండి!

**- అతి తక్కువ ఖర్చుతో, కిరిగిస్తాన్ చారిత్రక వైద్యకళాశాలలో విద్యనభ్యసించండి !**
**- భారతీయ వైద్య విద్యాకాంక్షాపరులైన విద్యార్థులకు కిరిగిస్తాన్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ పిలుపు !**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వైద్య విద్య మీ కలగానే మిగిలిపోతోందా? ఏడాది పరిజ్ఞానాన్ని మూడు గంటలతో కొలిచే మార్కుల మాయాజాలంలో మీ ఆకాంక్షలు ఆవిరైపోతున్నాయా? అన్ని అవరోధాలనూ అధిగమించి, ఆకాశమే హద్దుగా ఎదగాలనుకుంటున్నారా? అయితే వైద్య విద్య కోసం కోట్లు ఖర్చు చేయాల్సిన పనిలేకుండా మీ స్వప్నాన్ని సాకారం చేసుకునే సదవకాశాన్ని కల్పిస్తోంది కిరిగిస్తాన్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్. అతి తక్కువ ఖర్చుతో, అత్యున్నత ప్రమాణాలతో, దశాబ్దాల చరిత్రకలిగిన మెడికల్ కాలేజీలో మీరు వైద్యవిద్యనభ్యసించే సువర్ణావకాశం మీ ముందుంది. ఎటువంటి అనుమానాలకూ తావులేకుండా, ఎలాంటి ఒడిదుడుకులకూ లోనుకాకుండా, అనుభవజ్ఞులైన ఫాకల్టీతో మీరు వైద్యవిద్యనభ్యసించే గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకోండి. భారతీయ వైద్యవిద్యావకాశాలకు కిరిగిస్తాన్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఇస్తోన్న పిలుపుఇది. కొద్ది మార్కుల తేడావల్లనో, ఆర్థిక పరిస్థితులవల్లనో మీ వైద్యవిద్యాభ్యాస జిజాస ఆగిపోరాదని మేం మనసారా ఆకాంక్షిస్తున్నాం.

కిరిగిస్తాన్ స్టేట్ మెడికల్ అకాడమీది దశాబ్దాల చరిత్ర. మీకన్నా ముందు అనేక మంది విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుని కిరిగిస్తాన్ వైద్యకళాశాలలో తీర్చి దిద్దుకున్నారు. వారిలో ఎందరో ఇప్పుడు ఇండియాలో తమ పవిత్ర వృత్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంకొందరు మీ ముందున్నారు. వారి అనుభవాలను అందిపుచ్చుకొని డాక్టర్ అవ్వాలన్న మీ స్వప్నాన్ని సాకారం చేసుకోండి. కిరిగిస్తాన్ స్టేట్ మెడికల్ అకాడమీ గురించి కొన్ని మాటలు.. కిరిగిస్తాన్ 1991లో స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. ఆ వెంటనే భారత దేశం ఆ దేశంతో దౌత్యసంబంధాలను ఏర్పాటు చేసుకుంది. కిరిగిస్తాన్‌తో భారత దేశానికి దౌత్యపరమైన, వాణిజ్య, ఆర్థికాంశాల్లో సత్‌సంబంధాలు కొనసాగుతున్నాయి. మనదేశ ప్రధానులు అందరికీ కిరిగిస్తాన్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. కిరిగిస్తాన్‌తో భారత్‌కు శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక, వాణిజ్యం, ఆర్థిక సహకారం, పౌరవిమానయానం, పెట్టుబడులు, డబుల్ టాక్సియేషన్ తదితర విషయాల్లో ఒప్పందాలు కూడా జరిగాయి.

**కిరిగిస్తాన్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రత్యేకతలు**

**1. ఆనాటి రష్యా ప్రభుత్వం కిరిగిస్తాన్‌లో 1939లో ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అంకురార్పణ చేసింది.**
**2. 112 విభాగాల్లో ఉన్నత వైద్య విద్యావకాశాలు ఈ కళాశాల ప్రత్యేకత.**
**3. 80 విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యావకాశాలు**
**4.80 ప్రత్యేక విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యావకాశాలు**
**5. బయోమెడికల్ పరిశోధనలకు ప్రత్యేక శిక్షణ**
**6. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద అనాటమీ లాబరేటరీ వసతి**
**7.వివిధ దేశాల మెడికల్ కౌన్సిల్స్ గుర్తింపు పొందిన వైద్య కళాశాల**
**8. 1953 నుంచి ECFMG గుర్తింపు కలిగి ఉన్న కళాశాల**
**9. మధ్య ఆసియాలోనే మొట్టమొదటి మహిళా సర్జన్ ఈ కళాశాలకు చెందినవారే**
**10. ఈ కళాశాలకు మన దేశ నేషనల్ మెడికల్ కౌన్సిల్ (%చీవీజ%) గుర్తింపు ఉంది.**

ఈ సంవత్సరం నిర్వహించిన "నీట్" పరీక్షకు దేశవ్యాప్తంగా 18,72,329 మంది రిజిస్టర్ చేయించుకున్నారు. 2021లో 16,14,777 మంది "నీట్" పరీక్ష కోసం రిజిస్టర్ చేసుకున్నారు. 2018లో 13,23,672 మంది, 2019లో 15,19,375 మంది, 2020లో 15,97,435 మంది నీట్ పరీక్షకు రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే దేశం మొత్తంలో ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య 542. దంత వైద్య కళాశాలలు 313. ఎంబీబీఎస్ సీట్లు దేశం మొత్తంలో ఉన్నది 83,125 మాత్రమే.

బీడీఎస్ సీట్లు 26,949. ఆయుష్ 52,720 సీట్లు, వెటర్నరీ సైన్స్ 525 సీట్లు మాత్రమే ఉన్నాయి. అందుకే విద్యార్థుల వైద్యవిద్యాకాంక్ష నెరవేరాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన, అన్ని అనుమతులు ఉన్న విదేశీ వైద్య విద్యావకాశాలను అందిపుచ్చుకోక తప్పదు. అందుకే చదువుపై ఆసక్తి ఉండీ, కొద్ది మార్కుల తేడాతో మెడికల్ సీటు కోల్పోయిన వారు, కష్టపడి తమ కలని సాకారం చేసుకోవాలనుకునే వారికి కిరిగిస్తాన్ ప్రభుత్వ కళాశాల ఆహ్వానం పలుకుతోంది.

నీట్ పరీక్షలో క్వాలిఫై అయిన వారు, వచ్చిన మార్కులతో సంబంధం లేకుండా, ఆసక్తి ఉండీ, చదవాలన్న తపన ఉన్నవారు వైద్య విద్యావకాశాన్ని అందింపుచ్చుకోవాలని పిలుపునిస్తున్నాం.

A.రామకృష్ణ, CEO, E WINGS(7997437437)

తగవే తగోల్ బాయ్ జుమాబే కోవిచ్

డీన్-ఎకడమిక్స్ కిరిగిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ, నందిగం డేవిడ్ , డైరక్టర్ డేవిడ్ నషాన్ ఎడ్యుకేషన్ కన్సల్టాన్సీ ,విజయవాడ తదితరులు పాల్గొన్నాను.

# కనీస వేతనాల బోర్డు ఏర్పాటుకై విశాఖ కలెక్టరేట్‌ను ముట్టడించిన కార్మికులు

- షెడ్యూల్ రంగాల కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి.
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం రాష్ట్రంలో కనీసవేతనాల బోర్డును ఏర్పాటు చేసి కనీసవేతనం 26వేలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నం కలెక్టరేట్‌ను కార్మికులు ముట్టడిరచారు. రాష్ట్రంలో షెడ్యూల్ రంగాల కార్మికులకు కనీసవేతనాలను సవరించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమానపనికి సమానవేతనం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేసారు.

కనీసవేతనం 26వేలు చెల్లించాలన్న డిమాండ్‌తో సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కార్యాలయాల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా విశాఖజిల్లా సరస్వతీపార్కు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వేలాది మంది కార్మికులు కదంతొక్కారు. సరస్వతీ పార్కు నుండి జగదాంబ, లేపాక్షి మీదుగా భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి అధ్యక్షతన జరిగిన సభలో సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ రంగాల్కైన షాప్స్, హాస్పిటల్స్, పెట్రోల్‌బంక్స్, సెక్యూరిటీ గార్డ్స్, రవాణా రంగం, హెూటల్స్, సీఫుడ్స్, ఆటోమోబైల్స్, ఎలక్ట్రానిక్స్, సినిమాహాల్స్, విద్యాసంస్థలు, ప్రైవేట్ పరిశ్రమలు, ఇండ్రస్టీయల్ ఎస్టేట్స్, ఆటోనగర్‌లు మొదలగు సంస్థల్లో సుమారు 50లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఒక్క విశాఖ జిల్లాలో 2లక్షల మంది పైబడి కార్మికులు పనిచేస్తున్నారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం ప్రతి 5సం?రాలకు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాల జివోలను సవరించాలి. 2006 నుండి నేటి వరకు జివోలను సవరించలేదు. దీనివలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికీ అనేకచోట్ల 7వేల రూ?ల నుండి 12వేల రూ?లు మాత్రమే జీతాలు ఇస్తున్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలతో పాటు విద్యా, వైద్యం, ఇంటిఅద్దెలు, వంటగ్యాస్, పన్నులు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 7వ పే కమీషన్ ప్రకారం పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం అన్‌స్కిల్డ్ 26వేల రూలు చెల్లించాలని చెబుతున్నా దీనిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధచూపడటం లేదన్నారు. మరోవైపు రాష్ట్ర వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి అందర్నీ పర్మెనెంట్ చేస్తామని చెప్పిందన్నారు. కానీ ఏ ఒక్కరినీ పర్మినెంట్ చేయకపోగా కార్మికులకు నష్టంచేసిందన్నారు.

2006 నుండి కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాలు మారినా కార్మికుల బ్రతుకులు అంధకారంలోకి నెట్టాయన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వస్తున్నాయి తప్పా వారికిచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్యం, రవాణా అత్యంత ఖరీదుగా మారిపోయిందన్నారు. వచ్చే ఆదాయాలు ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, ఇతర పన్నులు చెల్లించడానికే సరిపోతుందని మరి కుటుంబం ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. స్కీం వర్కర్లుకు, మున్సిపల్, ఆప్కాస్‌లో ఉండే కార్మికులకు ప్రభుత్వ పథాకాలేవీ అమలు కావటం లేదన్నారు.. నేడు రాష్ట్రంలో స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రతకల్పించి, కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు పోలీస్‌లు, ఆర్టీవో అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఆన్ లైన్ రవాణారంగం కార్మికులకు 8శాతంకి మించి యాజమాన్యాలు కమీషన్ తీసుకోకుండా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరహాలో వారికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ఇఎస్‌ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, శెలవులు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టకపోతే 2024లో వైసిపిని ఇంటికి పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూలి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 75శాతం స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం దానిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసిందని ఎద్దేవాచేశారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూలి ప్రభుత్వం కాంట్రాక్టర్ల వ్యవస్థలేకుండా చేస్తామని చెప్పి హాస్పిటల్స్, ఆర్టీసి, విద్యుత్, డిఆర్‌డిఏ తదితర ప్రభుత్వసంస్థల్లో కార్మికులను ముక్కలు ముక్కలు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను కొనసాగించడం దుర్మార్గమన్నారు. షాపింగ్‌మాల్స్, సెక్యురిటీ కార్మికులకు పని గంటలను పెంచి నామమాత్రపు జీతాలు ఇస్తున్నా లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇంటిపనివారలకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక పథకాలు అమలు చేయాలన్నారు. తోపుడుబండ్ల కార్మికులను అక్రమంగా తొలగింపులు ఆపి ఉపాధిరక్షణ కల్పించాలన్నారు.

ఈ ధర్నాలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాద్యక్షులు, 78వవార్డు కార్పొరేటర్ డా.బి.గంగారావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పివిఎస్‌బి శ్రీనివాసరాజు, నాయకులు బి.జగన్, ఆర్.లక్ష్మణమూర్తి, పి.పైడిరాజు, ఎం.సుబ్బారావు, బి.వెంకటరావు, ఎం.రాంబాబు, జి.అప్పలరాజు, వి.ఎన్.కుమార్, పి.వెంకటరావు, వై.రాజు, పి.రాజ్‌కుమార్, ఒ.అప్పారావు, కొవిరి అప్పలరాజు, శంకరావు, పబ్లిక్ సెక్టార్ కో%--%ఆర్డినేషన్ కోకన్వీనర్, కె.ఎం.కుమార్ మంగళం, కె.కుమారి తదితరులుపాల్గొని నాయకత్వం వహించారు.

# ఆదివాసీలకు తప్పని డోలీ మోతలు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం గొడుగులంబంధ గ్రామానికి చెందిన కొర్ర శాంతి డెలివరీ కోసం భర్త కొర్ర దాస్ మరియు గ్రామస్తులు దట్టమైన అడవి మార్గం గుండా కాలినడకన గర్భిణీ మహిళలను డోలీ మోతతో తీసుకురావడం కలచి వేస్తోంది. ఈ విషయాన్ని కొర్ర శాంతి భర్త దాస్ సామాజిక సేవకుడు బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా సమాచార హక్కు చట్టం కో కన్వీనర్ అర్జున్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్ళు గడిచినా ఆదివాసీల కష్టాలు, బాధలు తీరలేదన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మారుమూల ప్రాంతాలకు రహదారి నిర్మాణం చేసి ఆదుకోవాలని అర్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. అదే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ గిరిజన ప్రాంతంలో రహదారి నిర్మాణాలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

# ఘనంగా బహుళదశమి ప్రత్యేక పూజలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో బహుళ దశమి సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ఆలయ అర్చ కులు శ్రీకాంతా చార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో మంగళ ధ్వని వేదమంత్రములతో పంచామృత అభిషేకము ప్రత్యేక పూజలు విశేష అర్చనలు ఘనంగా నిర్వహించారు తదుపరి శ్రీ స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీ రామనామ సంకీర్తన చేశారు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తులచే సామూహికంగా సుందరాకాండ పారాయణ అర్చన హారతి నిర్వహించడమైనది ఆలయానికి విచ్చేసిన భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు దంపతులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు .

# నటనకు జీవం పోసిన మహనీయుడు అక్కినేని

## - పద్మ భూషణ్ డా.యార్లగడ్డ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు సినీ, నిజ జీవితం ఎన్నటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోందని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు, పద్మ భూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంథాలయంలో భూషణ్ బ్రదర్స్ కల్చరల్ అండ్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అక్కినేని జయంతోత్సవాలకు డా. యార్లగడ్డ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్, ఎఎన్ఆర్, ఘంటసాల వంటి మహనీయులు పుట్టిన గడ్డపై తాను జన్మించడం గొప్ప వరమని చెప్పారు. అక్కినేని సాంఘిక చిత్రాల్లో సహజమైన పాత్రలు పోషించి అన్ని వర్గాల వారి గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో ఆత్రేయ స్మారక కళా పీఠం కార్యదర్శి గంటి మురళి, సంగీత కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం కార్యదర్శి చెన్నా తిరుమలరావు, భూషణ్ బ్రదర్స్ సంస్థ అధ్యక్షులు బి. ఫణి భూషణరావు తదితరులు అక్కినేని చేసిన సేవల్ని కొనియాడారు.

తొలుత జరిగిన సినీ సంగీత విభావరిలో ఫణి భూషన్ పాడిన రసిక రాజ తాగువారము, రామ కృష్ణ, యమున పాడిన నా జీవన సంధ్యా సమయంలో, కృష్ణం రాజు, యమున పాడిన ఒక సారి కలలోకి, వెంకట్, గిరిజ పాడిన తకదినకా తప్పదయ్యా, సుబ్రహ్మణ్యం, గిరిజ పాడిన నువ్వునా ముందుంటే వంటి గీతాలతో పాటు ఒకే తోటలోనా, మల్లెలు పూచే చల్లని వేళ, వెన్నెల రేయి ఎంతో చలి చలి తదితర గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రాధారాణి చక్కని వ్యాఖ్యానం, సోమేశ్ కీ బోర్డు, ఏవీ చలం తబలా, బాబ్జి పాడ్స్, పైడి రాజు కాంగో వంటి సంగీత పరికిరాలతో వాద్యా సహకారం అందించారు. ... -చెన్నా

# అభివృద్ధి జరిగింది టీడీపీ హయాంలోనే...

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం కొయ్యూరు మండలంలో టీడీపీ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎంవివి ప్రసాద్ రైస్ మిల్ ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీలోనే జరిగిందన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వటం లేదన్నారు. నాపై 14 కేసులు పెట్టారని, నన్ను ఎదుర్కోలేకే పట్ట పగలు మానేసి, రాత్రిపూట వచ్చి మా ఇంటి ప్రహరీ గోడ ధ్వంసం చేశారన్నారు. ప్రస్తుతం ప్రజలు వైయస్సార్ పార్టీని, ముఖ్యమంత్రి జగన్ మాటలు ఇప్పటికే నమ్మటం లేదని, ఉన్న ఒక సంవత్సరం వరకు అయినా సరే ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు, యువత, మేధావులు ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేస్తే అభివఅద్ధి ఉంటుందని, లేకపోతే మళ్లీ పిల్లల భవిష్యత్తు, యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు.

సచివాలయ వ్యవస్థ కంట ముందు, పంచాయతీరాజ్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి, రాబోయే రోజుల్లో ఓటు బ్యాంకుకు ముఖ్యమంత్రి ఏర్పాటు చేసు కున్నారన్నారు. బుర్ర లేని జగన్ పరిపాలనకు 70 మంది సలహాదారులు ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీ అన్నారు. జిల్లాలు విభజించి, ప్రజలకు నానా ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.వి.వి.ప్రసాద్, బర్రా నాగరాజు, బర్రా విజయ్ కుమారి, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామమూర్తి, గొలుగొండ మాజీ జెడ్పిటిసి అడిగర్ల అప్పలనాయుడు, అనిశెట్టి చిరంజీవి, బకీర్ ఖాన్, రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం, కొయ్యూరు సర్పంచ్ బాలరాజు, రేవల్ల సర్పంచ్ లక్ష్మి, కొట్టేటి బాసి, దుచ్చరి చిట్టిబాబుతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గన్నారు. ఇదిలా ఉండగా మండలానికి వచ్చిన అయ్యన్నపాత్రుడుతో ఫోటోలు దిగడానికి కార్యకర్తలు ఉత్సాహం వ్యక్తం చేశారు.

# సీపీఐ జాతీయ మహాసభ లు సందర్భంగా

# 14న జరిగే ప్రజా ప్రదర్శను జయప్రదం చేయండి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు



కాకినాడ (విజయభాను న్యూస్) : అక్టోబర్ 14 నుండి 18 వ తేదీ వరకు విజయవాడ లో జరగనున్న సిపిఐ 24 వ జాతీయ మహాసభ లు సందర్భంగా 14 న జరిగే ప్రజా ప్రదర్శనను జయప్రదం చేయాలనీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు.

మంగళవారం ఉదయం రేచర్లపేట ,అయోధ్యానగర్, వాకలపూడి తదితర ప్రాంతాల్లో మధు ,కె బోడకొండ, తోకల ప్రసాద్ లు కలిసి వాడ వాడ కు సిపిఐ లో భాగంగా ప్రచార కార్యక్రమము జరిగింది. మధు మాట్లాడుతూ ఆర్ స్ స్ నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే వామపక్షాలు బలపడాలని మధు అన్నారు.

బీజేపీ ను ఎదుర్కొనే శక్తీ ఎర్రజెండాకు ఉందని అన్నారు ఈ జాతీయ మహాసభ ల్లో పార్టీ నిర్మాణం ,భవిష్యత్ కర్తవ్యాలు పలు అంశాలపై నిర్ణయాలు చేస్తామని అన్నారు.

# ఉక్కు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ

# ఎంపీ రామ్మోహన్ నాయుడుకు వినతి



గాజువాక (విజయభాను న్యూస్): శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు నివాసం వద్ద విశాఖ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి. పెంటిరాజు ఆధ్వర్యంలో యువత సభ్యులు కలిసి ఉక్కు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ ఎం పి రామ్మోహన్ నాయుడుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి విశాఖ స్టీల్ ప్లాంట్లో ఎటువంటి నోటిఫికేషన్ విడుదల కాలేదని, గత టిడిపి ప్రభుత్వంలో ఏడాదికి 1500 చొప్పున 10వ తరగతి, ఐ టి ఐ పూర్తిచేసిన నిరుద్యోగ అభ్యర్థుల కోసం టెక్నీషియన్, కలాసి, డ్రైవర్లు నోటిఫికేషన్ విడుదల చేశారని గత మూడేళ్ల నుంచి ఒక నోటిఫికేషన్ లేక నిర్వాసితులు గాని చుట్టుపక్కల నిరుద్యోగ యువత గాని ఆశగా ఎదురుచూస్తున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఏటా వేల సంఖ్యలో ఉక్కు ఉద్యోగులు పదవీ విరమణ చెందుతున్నారు. వారి ఖాళీలను పూర్తి చేయకుండా యాజ మాన్యం అలసత్వం ప్రదర్శిస్తుంది, ఉక్కు ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది అయినా సరే ఉక్కు యాజమాన్యం గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ ఉద్యోగాలను భర్తీ చేయాలని దీనిపై పార్లమెంట్లో జరిగే సమావేశంలో సంబంధిత మంత్రివర్గంతో చర్చలు జరిపి నిర్వాసితుల కోసం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసేలా కృషి చేయాలని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తి సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడి తన వంతుగా కృషి చేస్తానని ఎం పి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత సభ్యులు వైస్ ప్రెసిడెంట్ గంతకొరు శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ దయల రమణ, అధికార ప్రతినిధి దాసరి గణేష్,గాజువాక నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ముమ్మిడివరపు రాముపాల్గొన్నారు.

# ఏపీలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర భారీగా విజయవంతం చేద్దాం

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శాంతకుమారి!



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ (విజయభాను న్యూస్) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో విజయవాడ శ్రీ రామ ఫంక్షన్ హాల్.నందు భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య డెలిగేట్స్ కాంగ్రెస్ పార్టీనేతలతో సమావేశానికి అరక నియోజకవర్గం ఇన్చార్జి పాచిపెంట శాంతకుమరి హాజరై భారత్ జోడోయాత్ర. పాదయాత్ర.ఈ కార్యక్రమం రాహుల్ గాంధీ చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని వ్యక్తం చేశారు.ప్రతి నాయకులు ప్రతి కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలని ఈ కార్యక్రమంభారత్ జోడో యాత్ర విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మాజీ ప్రధాన మంత్రి ఇందిరమ్మ మనవడు మరియు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ తనయుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతము భారత దేశము ప్రజలు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకులు ధరలు. వంటగ్యాస్ ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు అలాగే జిఎస్టి అనేక రకాల సమస్యలు నిరుద్యోగులు అష్ట కష్టాలు పడుతున్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానుఅని పచ్చి అబద్ధం చెప్పిన నరేంద్ర మోడీ నిరుద్యోగులకు మోసం చేసినందుకు రాహుల్ గాంధీ భారతదేశ ప్రజల కోసం న్యాయం కోసం ధర్మం కోసం.కన్యాకుమారి నుండి. కాశ్మీరు వరకు సుమారు 3600 కిలోమీటర్లు భారత్ జూడో పాదయాత్ర చేస్తున్నారు. విద్యార్థుల నుండి ఉద్యోగస్తుల నుండి ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కూడా ఉత్సాహంతంగా మహా యాత్రలో పాల్గొంటున్నారు మంచి స్పందన వస్తుంది వచ్చేనెల రాహుల్ గాంధీ జోడో మహా పా కనుకఈ సందర్భంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సభను ఉద్దేశించి ప్రసంగించారు అలాగే ఈ కార్యక్రమం నందు కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ గారు అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# పాడిరైతుల కుటుంబాలకు అండగా హెరిటేజ్

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతుల కుటుంబాలకు హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామానికి చెందిన పాడిరైతు వి గోవిందరావు ఇటీవల మృతి చెందడంతో మృతిని భార్య వి రవణమ్మకు రూ. 50 వేలు చెక్ ను మేనేజర్ కూండ్రపు శేషు చేతులు మీదుగా మంగళవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా...

ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పై రూ. 50 కు, కృత్రిమ గర్భధారణ (ఆడదూడ పుట్టేటందుకు) 500 రూపాయలకు చెయ్యబడును అన్నారు. హెరిటేజ్ లో సభ్యత్వం ఉన్న పాడిరైతు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజంగా మరణిస్తే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడిరైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పంచాయతీ ఖాతాలో నిధులు జమ చేయండి లేదా ప్రభుత్వం పై ప్రజా తిరుగుబాటు తప్పదు

## ప్రజాచైతన్య దీక్ష లో దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి




అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు : ముంచింగిపుటు మండలం ధారెల గ్రామ పంచాయతీ లో 14,15 వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతి ఖాతలో జమ చెయ్యాలని డిమాండ్ చేస్తూ ప్రజా చైతన్య దీక్ష చేసారు, ఇ సందర్భంగా సర్పంచ్ పాంగీ పాండు రంగ స్వామీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీల కు కేటాయించే నిధులు పంచాయితిలకు కేంద్రం తేది 11/11/2021 న 15 వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతి లకు కేటాయించిందని 12/11/2021 న రాష్ట్ర ప్రభుత్వం సిఎఫ్ఎంస్ ఖాతా నుండి రాష్ట్ర ప్రభుత్వం దొంగలించుకొందని అయితే అతి తెలివిగా తేది 1/12/2021 న కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు అమలు చేయాలంటూ పంచాయతీ రాజ్ కమషనర్ ఉతర్లువు జారిచేయటం సిగ్గు చేటని రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 %+% 11వ షెడ్యూల్ లో పెర్గొన్న 29 అంశాలు ప్రకారం గ్రామ పంచాయతీ లకు సర్వ అధికారలు ఇవ్వాలని, తేది 07/01/2021 రాష్ట్ర ప్రభుత్వనికి కేంద్ర ప్రభుత్వ రంగ జాతీయ బ్యాంకు లో సర్పంచ్ ల పిఎఫ్ఎమ్స్ ఖాతలో జమ చెయ్యాలని కేంద్రం ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం లో చలనం లేదని రాష్ట్రం లో 12918 గ్రామ పంచాయితీలకు 7659.79 కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి సహకరించాలని కేంద్రం పంచాయితీ లకు నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం దారిమల్లిస్తుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వంనికి కళ్లు తెరిపించలని పంచాయితీలో ప్రజా చైతన్య దీక్షలు మొదలు పెట్టామని ప్రభుత్వం నిధులు ఇచేవరకు ప్రజా చైతన్య దీక్షలు చేసి ప్రజ చైతన్యం ద్వారా ప్రభుత్వం పై ప్రజ తిరుగుబాటు ద్వారా నైన గ్రామాల అభివృద్ధికి పంచాయితీ నిధులు రప్పించు కుంటమని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని ధారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఇ కార్యా క్రమంలో వైస్ సర్పంచ్ మధు జెడ్ వార్డు మెంబెర్లు కేశవరావు, రామన్న, గ్రామ పెద్దలు చెట్టి ఖేత్రపాలుడు, పాంగి దేవేంద్రుడు, తాంగుల జగత్రయ్, మహిళలు దుర్గమ్మ, లక్ష్మి, బాబీ, శాంతమ్మ, ఈశ్వరమ్మ, పుష్ప, తిరుమలమ్మ, పాంగి దేవి, సమరెడ్డి లక్ష్మి తధితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఇంటి భాషే మన భాష

## తెలుగు భాషను అన్ని కార్యాలయాల్లో పటిష్టంగా అమలుచేయాలి

## రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్



శ్రీకాకుళం : తెలుగు భాషను అన్ని కార్యాలయాల్లో పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధికారులకు సూచించారు. తెలుగు భాషను పాలనా భాషగా ఉపయోగించాలని అన్నారు. అధికార భాషగా తెలుగు అమలు తీరు పరిశీలనకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తో కలిసి మంగళవారం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ, తెలుగు భాషలే నన్ను గొప్ప వాడిగా చేసినవని చెప్పారు. ఇంతవరకు అధికార భాషాసంఘానికి లేనటువంటి విశేషమైన అధికారాలను ఈ సంస్థ ద్వారా తీసుకోవడానికి నిర్ణయించడమైనది.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో బడుగు బలహీన వర్గాల వారు చేసిన విజ్ఞప్తి మేరకు వారి కోరిక తీర్చినట్లు వివరించారు. ప్రతీ పాఠశాలలో తెలుగు వినబడాలి, తెలుగు వ్రాయాలి, తెలుగు మాట్లాడాలన్నారు. మన భాషపై మమకారం ఉండాలని స్పష్టం చేశారు. తెలుగు భాషను ప్రేమిద్దాం ఇంటి భాషే మన భాష అని చెప్పారు. మేము తెలుగు వారమని చెప్పి, తెలుగు భాషను కాపాడుకోవాలన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఉన్నప్పుడు పలువురు అన్న అంగ్లమాధ్యమం ప్రవేశపెట్టమని కోరినట్లు చెప్పారు. సమావేశానికి హాజరైన అధికారులు ఎవరైనా మీ పిల్లలకు తెలుగు పాఠశాలలో చదివిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి పాఠశాలలో తెలుగు ఉండాలి, తెలుగు కనబడాలి, తెలుగు చదవాలని ముఖ్యమంత్రి అన్నట్లు చెప్పారు. అందరూ ఒక్క మూడు నెలల్లో మన మాతృభాషను గుర్తించి పూర్తి స్థాయిలో అమలు జరిగేలా అందరూ కృషి చేయాలన్నారు. తెలుగు వాడుక భాషకు గిడుగు రామమూర్తి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. మనం మాట్లాడే భాషనే వ్రాయాలన్నారు. సంకల్పంతో ముందుకు సాగి తెలుగు భాషను ప్రోత్సహించాలన్నారు. తెలుగు అకాడమీని, అధికార భాషా సంఘంను పునరుద్ధరించారని చెప్పారు. ప్రాచీన భాషా హోదాను వై యస్. రాజశేఖర రెడ్డి సంపాదించారని ఆయన తెలిపారు. ప్రాచీన భాషా అధ్యయన కేంద్రంను రాష్ట్రానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆత్మన్యూనత వదిలి మన భాషకు ప్రాదాన్యత ఇవ్వాలని ఆయన ఉద్బోధించారు. గొప్ప వారసత్వ సంపద కలిగిన మృదు మధుర భాష అని ఆయన చెప్పారు. పాలనా భాషగా చేయుటకు అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఏదైనా సంస్థ యజమాని తన సంస్థ పేరును తెలిపే నామ ఫలకాన్ని తెలుగులో ప్రదర్శించక పోతే ఆ యజమాని రూ.50,000/- వరకు విధించే జరిమానాతో శిక్షార్హుడని, ఆ యజమాని రెండు సార్లు అదే నేరానికి పాల్పడినట్లయితే జరిమానాతో పాటు మూడు నెలలకు మించకుండా జైలు శిక్ష విధించవచ్చును తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా శంకుస్థాపన లేదా ప్రారంభోత్సవ సమయాలలో బాధ్యులైన ప్రభుత్వ శాఖాధిపతి లేదా సంస్థాధిపతి తెలుగులో శిలాఫలకాల తయారీలో విఫలమైతే రూ. 10,000/-ల వరకు జరిమానా విధించ వచ్చునన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇతర శాఖలతో గాని, ప్రజలతో గాని తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపని శాఖాధిపతి లేదా సంస్థాధిపతికి రూ.5,000/- ల వరకు జరిమానా విధించవచ్చునన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అధికార భాషగా తెలుగు అమలును సమీక్షించని శాఖాధిపతికి రూ.5,000/-ల వరకు జరిమానా విధించవచ్చని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో జరిపే కార్యకలాపాలలో తెలుగు భాషను, ఉపయోగించని యెడల రూ.10,000/- ల వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తెలుగును పాఠ్యాంశంగా గాని, బోధన మార్చడంగా గాని అమలు చేయని ఏదైనా విద్యా సంస్థాధిపతికి రూ.50,000/- లు లేదా 6 నెలలకు మించకుండా జైలు శిక్షను విధించవచ్చునన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ తెలుగు భాషకు ఒక సౌందర్యం, తీపి ఉందని కొనియాడారు. ఉత్తరాంధ్రకు సంగీతం, నాట్యం, భాషలకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ తెలుగు భాషను కాపాడుకుందామని కోరారు. కోర్టులు కూడా స్థానిక భాషలో ఉండే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అమలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# విద్యుత్తు, సౌర శక్తి ఆధారిత వాహనాలదే భవిష్యత్తు

## గీతంలో త్రిపుర ఈ.ఆర్.సి ఛైర్మన్ రాధాకృష్ణ



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : కాలుష్యాన్ని నియంత్రించడానికి, చమురు వినియోగాన్ని తగ్గించడానికి విద్యుత్తు వాహనాల వినియోగంపై ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికతో ఉన్నాయని భవిష్యత్తులో విద్యుత్తు ఆధారిత, సౌరశక్తి ఆధారిత వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ప్రముఖ సంప్రదాయేతర ఇంధన వనరుల నిపుణుడు, త్రిపుర రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈ.ఆర్.సి) ఛైర్మన్ డి.రాధాకృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తక్కువ వ్యయంతో విద్యుత్తు వాహనాలను ఛార్జింగ్ చేయడం, సౌర పలకలను వాహనాలకు అమర్చడం, ఫ్యూయల్ సెల్‌ల వినియోగం ద్వారా విద్యుత్తు వాహనాలు ఏ అవాంతరం లేకుండా నడపవచ్చునని ఆయన తెలిపారు. ప్రపంచంలో సౌరశక్తి ఉత్పాదనలో భారత దేశం మూడవ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండళ్ళ ప్రధాన లక్ష్యం నాణ్యాత ప్రమాణాలతో కూడిన అవాంతరాలు లేని విద్యుత్తు సరఫరాను ప్రజలకు అందించడమేనని ఆయన పేర్కొన్నారు. విద్యుత్తు రంగంలో సంస్కరణలు ముఖ్యంగా స్మార్ట్ మీటర్లు, గ్రిడ్‌లు, సంప్రదాయేతర ఇంధన వనరుల ప్రోత్సాహకాలు, అంతర్ రాష్ట్ర విద్యుత్తు పంపిణీ, విద్యుత్తు ఆర్థిక అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్ అధ్యక్షత వహించగా, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.సెవెంత్‌లైన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యు.సల్మా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బొత్స ఝాన్సీకి ఏయూ డాక్టరేట్

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థిని, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మికి ఏయూ డాక్టరేట్ లభించింది. సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. న్యాయ కళాశాల ఆచార్యులు డి.సూర్యప్రకాశ రావు పర్యవేక్షణలో న్యాయ శాస్త్రంలో 'విమెన్ ఎంపవర్‌మెంట్ త్రూ పంచాయత్ రాజ్ ఇన్ ఇండియా- ఏ సోషియో లీగల్ స్టడీ విత్ రిఫరెన్స్ టు నార్త్ ఆంధ్ర' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గతంలో బొత్స ఝాన్సీ లక్ష్మి ఏయూ తత్వశాస్త్ర విభాగంలో పరిశోధన జరిపి డాక్టరేట్‌ను సాధించారు.




# విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్):విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,14 వ వార్డ్ కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు,49వార్డు పెద్దలు బాపునాయుడు,సీనియర్ నాయకులు హరిపట్నాయక్,ఉదయ్ భాస్కర్,వసంతల అప్పారావు,బొడ్డేటి కిరణ్,గాలి ప్రసాద్,సారిపిల్లి సంతోష్,జక్కంపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారికి రూ.కోటి విరాళం



తిరుమల, : తిరుమల శ్రీవారికి ఓ భక్తుడు భారీగా విరాళం అందజేశారు. చెన్నైకి చెందిన సుబీనా బాను, అబ్దుల్ ఘనీ దంపతులు శ్రీవారి ఆలయానికి రూ.1.02కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తం విరాళంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.15లక్షలు, ఇటీవల ఆధునికీకరించిన శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో నూతన ఫర్నిచర్, వంటశాలలో పాత్రల కోసం రూ.87లక్షలు అందజేశారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈవో ధర్మారెడ్డికి దాతలు తమ విరాళం చెక్కును అందజేశారు.

# పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించొద్దు

## - జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నగరంలో పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 30వ వార్డు పరిశిలోని తాడివీధి, ఏనుగల వీధి, సాలిపేట తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ కె అప్పల రత్నం తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్యం పై నిర్లక్ష్యం వహించరాదని, వార్డులో చాల చోట్ల కాలువలలోనూ, బహిరంగ ప్రదేశాలలోనూ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు అధికారులు దగ్గరుండి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. చెత్త ఎక్కువగా పడే ప్రాంతాలలోని చుట్టూ ప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఇంటిలోని చెత్తను ఏమి చేస్తున్నారూ..., క్లాప్ వాహనం సమయానికే వస్తుందా అని స్థానిక ప్రజలను కమిషనర్ ఆరా తీయగా సమయానికే చెత్త తరలించే వాహనం వస్తుందని, రాని రోజులలో ఇంటిలోని వ్యర్థాలను సమీప డస్ట్ బిన్లలో వేస్తున్నామని కమిషనర్ కు ప్రజలు తెలిపారు. సమీప టిఫిన్ సెంటర్ వద్దకు వెళ్లి ఆహార పదార్థాల ప్యాకింగ్, వాడే ప్లేట్లను పరిశీలించి, వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేయాలని సూచించడంతో పాటూ ఎప్పటికీ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడరాదని టిఫిన్ సెంటర్ యజామానికి సూచించారు.

నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్ల స్థానంలో కళ్యాణ మండపం నిర్మించాలని అడిగామని అందుకు స్పందించి, ప్రజా మరుగుదొడ్లను తొలిగించారు కాని, కళ్యాణ మండపం నిర్మించుటకు అనుమతులు ఇంకా మంజూరు కాలేదని ఇక్కడ ప్రజల అవసరార్ధం కళ్యాణ మండపం నిర్మించుటకు అనుమతులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకు రాగ కమిషనర్ సానుకూలంగా స్పందించి పరిస్కరిస్తామని తెలిపారు.

అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహనా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు దోమల వృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటూ మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబల కుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, డెంగ్యూ దోమ మంచి నీటిలోనే పుడుతుందని, అందుకు ఇళ్లలోని మంచి నీరు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉంచరాదని, పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, ఖాళీ సీసాలు, పూల కుండీలు లోని నీరు, కొబ్బరి బొండాలు మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలని పనికిరాని వ్యర్థాలను ప్రతి రోజూ ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. వర్షాలు అధికంగా పడుతున్నందున రోడ్డు ఇరుపక్కల ఉన్న గుంతలలోనూ, కాలువలలోనూ, నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులన ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్య నిర్వాహక ఇంజినీరు రమణ మూర్తి, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, ఎసిపి వెంకటేశ్వర రావు, ఇతర ప్రజారోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి కి ఈ - పాస్ యంత్రాలు

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఈ - పాస్ యంత్రాల ద్వారా యూజర్ చార్జీలు వసూలు చేయుటకు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐసిఐసిఐ బ్యాంకు ఇంచార్జ్ హర్షవర్ధన్ ఇతర బ్యాంకుల సిబ్బందితో కార్యదర్శుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి సచివాలయాల ద్వారా చెల్లిస్తున్న యూజర్ చార్జీల వసూలు కొరకు శానిటరీ కార్యదర్శులకు బ్యాంకు అధికారులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా వినియోగదారులు చెల్లించే రుసుం నేరుగా జివిఎంసి ఖాతాలోకి వస్తుందని, వినియోగదారునికి వెంటనే రసీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జివిఎంసి పరిధిలోని అన్ని విషయాల శానిటరీ కార్యదర్శులందరుకూ ఈ - పాస్ యంత్రాలు పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com